TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
గురువారం జూలై 18,2024

రామోజీరావు జీవితాంతం ప్రజాపక్షమే




B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం జూలై 18,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# ఇంటింటికీ వెళ్లి చెప్పండి రుణమాఫీ చేశామని..

- -ఊరూరా పండగలా సంబరాలు నిర్వహించండి
- -7 నెలల్లో సంక్షేమానికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం
- -ప్రజల్లోకి దీన్ని తీసుకువెళ్లడంలో వెనకబడ్డాం
- -పీసీసీ నేతలతో ప్రత్యేక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి




**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
రూ.లక్ష వరకు ఉన్న రుణమాఫీ సొమ్ము రూ.7 వేల కోట్లు గురువారం(నేటి) సాయంత్రం 4 గంటలకు నేరుగా రైతుల రుణఖాతాల్లో జమ అవుతాయని.. ఈ విషయాన్ని ప్రతి ఓటరుకు కాంగ్రెస్ నేతలు సగర్వంగా చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. "నా జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు. ఈ నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు, ఆగస్టులో రూ.2 లక్షల వరకు రుణమాఫీతో ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం. ఈ విషయాన్ని పోలింగ్ బూత్‌స్థాయి వరకు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరికి వివరించండి. ఎక్కడికక్కడ పండగ వాతావరణంలో సంబరాలు జరపండి" అని ఆయన నిర్దేశించారు. "రైతులందర్నీ రుణ విముక్తులను చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. కేసీఆర్‌లా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదు. చిత్తశుద్ధితో ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం. దీనిపై జాతీయస్థాయిలో చర్చ జరగాలి. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఒకే విడతలో రూ.31 వేల కోట్లతో రుణమాఫీ చేయలేదు. రాహుల్‌గాంధీ ఇచ్చిన గ్యారంటీ హామీని అమలు చేశామని పార్లమెంటులో ఎంపీలు ప్రస్తావించాలి. దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలి. వ్యవసాయ విధానంలో తెలంగాణ నమూనాను దేశం అనుసరించేలా ఉండాలి' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**గోరంత చేసి, కొండంత ప్రచారం చేసుకుంటున్న మోదీ**
చేసిన పనులు చెప్పుకోవడంలో, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో వెనకబడి ఉన్నామని కాంగ్రెస్ నేతలతో రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గోరంత చేస్తే కొండంత ప్రచారం చేసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 నెలల స్వల్పకాలంలో సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యామని ఆయన చెప్పారు. ఇందులో పార్టీ వైఫల్యంతో పాటు ప్రభుత్వ వైఫల్యమూ ఉందన్నారు. బుధవారం ప్రజాభవన్‌లో పీసీసీ నేతలతో సీఎం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పార్టీ నేతలు మధుయాస్కీ, జీవన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ నేతలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం అంతర్గతంగా నేతలకు పలు విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేస్తున్నామన్న విషయానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ మూడు రోజులూ రాష్ట్రమంతటా పండగ వాతావరణం కన్పించాలని, అంతటా దీనిపైనే చర్చ జరగాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. రైతు వేదికలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో బాణసంచా కాల్చాలని, బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలని నిర్దేశించారు. ఎమ్మెల్యేలు, ఇటీవలి అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 2004లో ఏకకాలంలో రుణమాఫీ చేశారని.. ఆ తర్వాత ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మాత్రమే చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంత గుర్తింపు వచ్చిందో రుణమాఫీకి అంతేస్థాయిలో ప్రజల్లో ఆదరణ వస్తుందన్నారు. కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఇతర పదవులు ఇచ్చింది పనిచేయడానికేనని.. ఎవరూ ఇంట్లో కూర్చోవద్దని సీఎం సూచించారు..
వివరాలు 2 పేజీలో

## రాష్ట్ర బడ్జెట్

## రూ.2.50 లక్షల కోట్లు?



### కేంద్ర గ్రాంట్లు, రుణాలు రూ.60 వేల కోట్లని అంచనా

### 25న శాసనసభలో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25) బడ్జెట్‌ను వాస్తవిక అంచనాలతో రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆర్థిక శాఖకు సూచించింది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా... ఎంతమేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంతమేరకే కేటాయింపులతో రూపొందించాలని నిర్దేశించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లలో ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వంద శాతం వ్యయం చేయలేదని, ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలావివరాలు 2 పేజీలో

## రాష్ట్ర ప్రజల మనోభావాలతో భాజపా ఆటలు

### ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల




## శెభాష్ డాక్టర్

### కొండలు ఎక్కి.. వాగులు దాటి.. ఆదివాసీలకు వైద్య సేవలు

### ఆదర్శంగా ములుగు జిల్లా వైద్యాధికారి అప్పయ్య



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
ఆయన స్వయానా గిరిజనుడు. వర్షాకాలంలో వైద్యసేవలు అందక గిరిజనులు పడే కష్టాలు.. గాలిలో దీపాల్లా ఆరిపోయే ప్రాణాలు ఆయనకు గుండెకోత మిగిల్చేవి. ఆ పరిస్థితుల్లో మార్పు తేవాలనే లక్ష్యంతో కష్టపడి చదివి వైద్యుడు అయ్యారు. జిల్లా వైద్యాధికారిగా పదోన్నతి పొందారు. అయినా తన మూలాలను మరిచిపోలేదు. ఇప్పటికీ తానే స్వయంగా కి.మీ.కొద్దీ అడవుల్లో నడిచి వెళ్లి గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయనే ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య. మంగళవారం ములుగు జిల్లాలోని వాజేడు మండల కేంద్రానికి 16 కి.మీ. దూరంలో ఉన్న పెనుగోలు గ్రామానికి సిబ్బందితో కలిసి ఇలా పలు వాగులు దాటివెళ్లి వైద్యం

## జలవనరుల పరిరక్షణపై ఏఐ



**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**
చెన్నై నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో జల వనరులు కలుషితం కాకుండా, నాణ్యతను పాటించేలా తమిళనాడులో వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకోసం కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతను వినియోగించేలా పరిశోధనలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు ఐఐటీ మద్రాస్‌లోని పరిశోధక నిపుణులతో కలిసి ఈ ప్రాజెక్టు చేపడుతున్నాయి. చెన్నైకి తాగునీటినిచ్చే 7కు పైగా జలాశయాలు నగర పరిసరాల్లో ఉన్నాయి. వాటి సంరక్షణ కోసం తమిళనాడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక సెన్సర్లు వినియోగించి, వివిధ విభాగాల దగ్గరున్న డేటాతో అనుసంధానించి నీటి నాణ్యతను నిత్యం(రియల్‌టైం) పర్యవేక్షించే విధానాన్ని తెస్తున్నారు. నీటి రంగు మారినా, పరిసర ప్రాంతాల వాతావరణం కలుషితమైనట్లు తెలిసినా, ఇతర ప్రాంతాల నుంచి కలుషితాలు జలాల్లో కలుస్తున్నా... సెన్సర్లు అప్రమత్తం చేస్తాయి. ప్రయోగాత్మకంగా నగర శివారులోని చెంబరంబాక్కం జలాశయంతో పాటు ఏపీ సరిహద్దు సమీపంలోని పూండి జలాశయంలో ఈ ప్రయోగాలు నిర్వహిస్తారు. ఏపీ నుంచి కృష్ణా జలాలు ఇందులోకి వస్తున్నాయి. ఈ ఏడాదే ఏఐ ప్రాజెక్టు పూర్తయ్యేలా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు రూ.5 కోట్లు వెచ్చిస్తోంది. తద్వారా చెన్నై నగరవాసులకు సురక్షిత నీటిని అందించాలని అడుగులు వేస్తోంది.జలాశయాల రక్షణకు మరో విధానాన్నీ తెస్తున్నారు. జలాశయాలు, చెరువులు, ఇతర నీటి వనరుల్ని ఉపగ్రహ సాంకేతికత సాయంతో మ్యాపింగ్ చేసి సరిహద్దులు నిర్ణయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం జలవనరుల శాఖ, రెవెన్యూ, స్థానిక సంస్థలతో పాటు, కాలుష్య నియంత్రణ మండలిని, ఐటీ శాఖను ఒకే తాటిపైకి తెస్తున్నారు. హద్దులు నిర్ణయించి ఆమోదం పొందాక.. ఆ పరిసరాల్లో ఎవరు ఆక్రమణలకు ప్రయత్నించినా, హద్దుల్లో తేడా వచ్చినా ఉపగ్రహ సాంకేతికత, ఇతర సెన్సర్లు వెంటనే వివిధ శాఖల్ని అప్రమత్తం చేసేలా ప్రత్యేక వ్యవస్థను తెస్తున్నారు. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు
వివరాలు 2 పేజీలో

# శెభాష్ డాక్టర్

మొదటి పేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

వాగును దాటుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య, వైద్య సిబ్బంది

వాజేడు, ములుగు, న్యూస్‌టుడే: ఆయన స్వయానా గిరిజనుడు. వర్షాకాలంలో వైద్యసేవలు అందక గిరిజనులు పడే కష్టాలు.. గాలిలో దీపాల్లా ఆరిపోయే ప్రాణాలు ఆయనకు గుండెకోత మిగిల్చేవి. ఆ పరిస్థితుల్లో మార్పు తేవాలనే లక్ష్యంతో కష్టపడి చదివి వైద్యుడు అయ్యారు. జిల్లా వైద్యాధికారిగా పదోన్నతి పొందారు. అయినా తన మూలాలను మరిచిపోలేదు. ఇప్పటికీ తానే స్వయంగా కి.మీ.కొద్దీ అడవుల్లో నడిచి వెళ్లి గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయనే ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య. మంగళవారం ములుగు జిల్లాలోని వాజేడు మండల కేంద్రానికి 16 కి.మీ. దూరంలో ఉన్న పెనుగోలు గ్రామానికి సిబ్బందితో కలిసి ఇలా పలు వాగులు దాటివెళ్లి వైద్యం అందించారు. వర్షాలు జోరందుకోవడంతో గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచిఉంది. దీనిపై ఆదివాసీలకు అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు వైద్యపరీక్షల నిర్వహణ, మందులు, దోమతెరల పంపిణీ నిమిత్తం స్వయంగా ములుగు జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ అల్లెం అప్పయ్య మంగళవారం జిల్లాలోని వాజేడు మండల కేంద్రానికి 16 కి.మీ. దూరంలో ఉన్న పెనుగోలు గ్రామానికి వెళ్లారు. తన వైద్య బృందంతో కలిసి మధ్యాహ్నం జోరువానలో నడక సాగించి రాత్రి 7 గంటలకు గ్రామానికి చేరుకుని అక్కడే బసచేశారు. బుధవారం ఉదయం శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఇద్దరికి మలేరియా నిర్ధారణ జరగడంతో వారికి ఔషధాలు అందించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి దోమతెరలు, మందులు అందించి, వ్యాధులపై అవగాహన కల్పించారు. డీఎంహెచ్‌వో వెంట వాజేడు వైద్యాధికారి మహేందర్, వైద్య సహాయకుడు చిన్నవెంకటేశ్, ఎక్స్‌రే టెక్నీషియన్ లఖన్, సిబ్బంది రమేశ్ తదితరులున్నారు.

గ్రామస్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి, డీఎంహెచ్‌వోగిరిజనులకు సేవచేయాలని వరంగల్ నుంచి ములుగుకుడీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య ఆదివాసీ గిరిజనుడు. ఆయనది ములుగు మండలంలోని మారుమూల గ్రామం అంకన్నగూడెం. నిరుపేద కుటుంబం. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదివారు. వసతి గృహాల్లో ఉన్నారు. అప్పయ్య ఎంబీబీఎస్ చదువుతున్న రోజుల్లోనే ఏజెన్సీ గ్రామాల్లో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు ఉత్తరాలు రాసేవారు. ఎంబీబీఎస్ పూర్తయ్యాక ప్రభుత్వ సర్వీసులో చేరి గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన వరంగల్ డీఎంహెచ్‌వో అయినప్పటికీ.. కొత్తగా ఏర్పడిన ములుగు జిల్లాలో వైద్య సేవలందించేందుకు డిప్యూటేషన్‌పై డీఎంహెచ్‌వోగా పని చేస్తున్నారు. ఎంతటి కష్టాన్నైనా భరించి జిల్లాలోని మారుమూల రవాణా సౌకర్యం లేని గ్రామాలకు కిలోమీటర్ల కొద్ది కాలినడకన వెళ్లి వైద్యసేవలందిస్తుంటారు. పలువురి ఉన్నతాధికారుల మన్ననలు పొందిన సందర్భాలనేకం.

# రాష్ట్ర బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్లు?

మొదటి పేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25) బడ్జెట్‌ను వాస్తవిక అంచనాలతో రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆర్థిక శాఖకు సూచించింది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా... ఎంతమేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంతమేరకే కేటాయింపులతో రూపొందించాలని నిర్దేశించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లలో ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వంద శాతం వ్యయం చేయలేదని, ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలా వాస్తవిక దృక్పథంతో పద్దు ఉండాలని ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తోంది. గత పదేళ్లలో 2019-20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5% వ్యయమైందని శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది రాష్ట్ర ఆదాయం, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ.2.50 లక్షల కోట్ల వరకు చేరే అవకాశాలున్నాయి. ఈ నెల 25న శాసనసభలో ప్రవేశపెట్టడానికి ఆర్థిక శాఖ రాష్ట్ర ప్రభుత్వ అనుమతిని అడిగినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆమోదం తెలపగానే అధికారులు తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈనెల 23న పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున వెంటనే రాష్ట్ర బడ్జెట్‌కు నిధుల కేటాయింపుపై తుదిరూపు ఇవ్వనున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు, బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలు కలిపి రూ.60 వేల కోట్లకు పైగానే ఉండవచ్చని ప్రాథమిక అంచనా.

**గతేడాది వ్యయం రూ.2.11 లక్షల కోట్లు**

ఇటీవలి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ప్రకారం... గత ఆర్థిక సంవత్సరం (2023-24) రాష్ట్రానికి రూ.2.59 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో అంచనా వేయగా, చివరికి రుణాలతో కలిపి రూ.2.18 లక్షల కోట్లే సమకూరింది. వ్యయం రూ.2.49 లక్షల కోట్లకుపైగా ఉంటుందని అంచనా వేస్తే రూ.2.11 లక్షల కోట్లే ఖర్చు చేసినట్లు తేలింది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.38,234 కోట్ల రుణాలను తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా... ఏకంగా రూ.49,589 కోట్లను సేకరించింది. ఇలా లక్ష్యానికి మించి రుణాలను సేకరించినా ఆదాయం రూ.2.18 లక్షల కోట్లే ఉందని కాగ్ నివేదిక వివరించింది.

# జలవనరుల పరిరక్షణపై ఏఐ

మొదటి పేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**



చెన్నై నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో జల వనరులు కలుషితం కాకుండా, నాణ్యతను పాటించేలా తమిళనాడులో వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. ఇందుకోసం కృత్రిమ మేధ(ఏఐ) సాంకేతికతను వినియోగించేలా పరిశోధనలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు ఐఐటీ మద్రాస్‌లోని పరిశోధక నిపుణులతో కలిసి ఈ ప్రాజెక్టు చేపడుతున్నాయి. చెన్నైకి తాగునీటినిచ్చే 7కు పైగా జలాశయాలు నగర పరిసరాల్లో ఉన్నాయి. వాటి సంరక్షణ కోసం తమిళనాడు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక సెన్సర్లు వినియోగించి, వివిధ విభాగాల దగ్గరున్న డేటాతో అనుసంధానించి నీటి నాణ్యతను నిత్యం(రియల్‌టైం) పర్యవేక్షించే విధానాన్ని తెస్తున్నారు. నీటి రంగు మారినా, పరిసర ప్రాంతాల వాతావరణం కలుషితమైనట్లు తెలిసినా, ఇతర ప్రాంతాల నుంచి కలుషితాలు జలాల్లో కలుస్తున్నా... సెన్సర్లు అప్రమత్తం చేస్తాయి. ప్రయోగాత్మకంగా నగర శివారులోని చెంబరంబాక్కం జలాశయంతో పాటు ఏపీ సరిహద్దు సమీపంలోని పూండి జలాశయంలో ఈ ప్రయోగాలు నిర్వహిస్తారు. ఏపీ నుంచి కృష్ణా జలాలు ఇందులోకి వస్తున్నాయి. ఈ ఏడాదే ఏఐ ప్రాజెక్టు పూర్తయ్యేలా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు రూ.5 కోట్లు వెచ్చిస్తోంది. తద్వారా చెన్నై నగరవాసులకు సురక్షిత నీటిని అందించాలని అడుగులు వేస్తోంది.

**నీటి వనరుల మ్యాపింగ్**

జలాశయాల రక్షణకు మరో విధానాన్నీ తెస్తున్నారు. జలాశయాలు, చెరువులు, ఇతర నీటి వనరుల్ని ఉపగ్రహ సాంకేతికత సాయంతో మ్యాపింగ్ చేసి సరిహద్దులు నిర్ణయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం జలవనరుల శాఖ, రెవెన్యూ, స్థానిక సంస్థలతో పాటు, కాలుష్య నియంత్రణ మండలిని, ఐటీ శాఖను ఒకే తాటిపైకి తెస్తున్నారు. హద్దులు నిర్ణయించి ఆమోదం పొందాక.. ఆ పరిసరాల్లో ఎవరు ఆక్రమణలకు ప్రయత్నించినా, హద్దుల్లో తేడా వచ్చినా ఉపగ్రహ సాంకేతికత, ఇతర సెన్సర్లు వెంటనే వివిధ శాఖల్ని అప్రమత్తం చేసేలా ప్రత్యేక వ్యవస్థను తెస్తున్నారు. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారు. రూ.30 కోట్లు వెచ్చించి జల వనరుల వ్యవస్థ సమాచారం, పర్యవేక్షణ వ్యవస్థకోసం ప్రత్యేక అప్లికేషన్, కంట్రోల్‌రూం సిద్ధం చేస్తున్నారు. ఉపగ్రహ సాంకేతికత, సెన్సర్లను ఈ వ్యవస్థతో అనుసంధానించేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఆయా జల వనరుల్ని యథాతథ స్థితికి తెచ్చేదాకా హెచ్చరికలు కొనసాగేలా ఈ వ్యవస్థ సాయపడుతుంది. నీటి నాణ్యత, జలాశయాల సంరక్షణలో భాగంగా ఏఐ, ఉపగ్రహ సాంకేతికతను చెంబరంబాక్కం, పూండి రిజర్వాయర్లతో పాటు పర్యాటక ప్రాముఖ్యత ఉన్న ఊటీ, కొడైకెనాల్ జలాశయాల్లోనూ వినియోగిస్తారు.

**చెత్తకూ అనుసంధానం**

ఏఐ సాంకేతికతను మరిన్ని ప్రాజెక్టుల్లో ఉపయోగించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణాల్లోని డంపింగ్‌యార్డుల్లో కాలుష్య పర్యవేక్షణకు ఏఐతో కూడిన థర్మల్ కెమెరాల్ని వినియోగించేలా రూ.4 కోట్ల ప్రాజెక్టును చేపడుతున్నారు. చెత్తగుట్టల నుంచి భూమిలోకి ఇంకే ప్రమాదకర రసాయనాలతో పాటు గాల్లో కలిసే వాయువుల్ని ఈ సాంకేతికతతో గుర్తిస్తారు. డంపింగ్ యార్డుల్లో చెత్త నుంచి అనూహ్య ఉష్ణోగ్రతలు వెలువడుతున్నా, మీథేన్ శ్రుతిమించినా, మంటలు చెలరేగినా, ఇతర దుష్ప్రభావాలు తలెత్తినా అప్రమత్తం చేసేలా వ్యవస్థను రూపొందిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణశాఖ ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది.

## రాష్ట్ర ప్రజల మనోభావాలతో భాజపా ఆటలు

మొదటి పేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

రాష్ట్ర ప్రజల మనోభావాలతో భాజపా ఆటలు ఆడుతోందని, దాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తిస్తే మంచిదని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల సూచించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగుసార్లు దిల్లీ పర్యటనకు వెళ్లినా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి ఒక్క ప్రకటనైనా వచ్చిందా? అని బుధవారం ఎక్స్ వేదికగా ఆమె ప్రశ్నించారు. 'ఎన్డీయే కూటమిలో పెద్దన్న పాత్ర పోషించాల్సిన చంద్రబాబు దిల్లీ చుట్టూ ఎందుకు తిరుగుతున్నారు? విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, పోలవరం, రాజధాని నిర్మాణాలకు ఇచ్చే సాయమేంటో మోదీ ప్రభుత్వంనుంచి చెప్పించగలిగారా?' అని ప్రశ్నించారు. 'రేవు దాటేదాకా ఓడ మల్లన్న.. దాటాక బోడి మల్లన్న సామెత భాజపా సిద్ధాంతమ'ని మండిపడ్డారు.

# ఇంటింటికీ వెళ్లి చెప్పండి రుణమాఫీ చేశామని..



మొదటి పేజీ తరువాయి

**అక్షరవిజేత తెలంగాణ బ్యూరో**

గోరంత చేసి, కొండంత ప్రచారం చేసుకుంటున్న మోదీ

చేసిన పనులు చెప్పుకోవడంలో, ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో వెనకబడి ఉన్నామని కాంగ్రెస్ నేతలతో రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గోరంత చేస్తే కొండంత ప్రచారం చేసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 7 నెలల స్వల్పకాలంలో సంక్షేమ, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యామని ఆయన చెప్పారు. ఇందులో పార్టీ వైఫల్యంతో పాటు ప్రభుత్వ వైఫల్యమూ ఉందన్నారు. బుధవారం ప్రజాభవన్‌లో పీసీసీ నేతలతో సీఎం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పార్టీ నేతలు మధుయాష్కీ, జీవన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ నేతలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం అంతర్గతంగా నేతలకు పలు విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. రూ.31 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేస్తున్నామన్న విషయానికి విస్తృత ప్రచారం కల్పించాలని, ఈ మూడు రోజులూ రాష్ట్రమంతటా పండగ వాతావరణం కన్పించాలని, అంతటా దీనిపైనే చర్చ జరగాలని పార్టీ శ్రేణులకు స్పష్టం చేశారు. రైతు వేదికలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో బాణసంచా కాల్చాలని, బైక్ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించాలని నిర్దేశించారు. ఎమ్మెల్యేలు, ఇటీవలి అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించాలన్నారు. మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 2004లో ఏకకాలంలో రుణమాఫీ చేశారని.. ఆ తర్వాత ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం మాత్రమే చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంత గుర్తింపు వచ్చిందో రుణమాఫీకి అంతేస్థాయిలో ప్రజల్లో ఆదరణ వస్తుందన్నారు. కార్పొరేషన్ ఛైర్మన్, ఇతర పదవులు ఇచ్చింది పనిచేయడానికేనని.. ఎవరూ ఇంట్లో కూర్చోవద్దని సీఎం సూచించారు..

**రూపాయి.. రూపాయి పోగుచేసి రుణమాఫీ: భట్టి**

రుణమాఫీ అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పోగుచేసి ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. రేషన్‌కార్డులు లేని సుమారు ఆరు లక్షల మంది సహా అన్ని రైతు కుటుంబాలకు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి ఓటరు దగ్గరకు వెళ్లి.. తలెత్తుకొని ప్రచారం చేయాలని నేతలకు సూచించారు. గతంలో మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీని నాలుగు దఫాలుగా పూర్తిచేసిందని, రూ.ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ రూ.రెండు లక్షల వరకూ రుణమాఫీని నెల వ్యవధిలోనే అమలు చేస్తోందని ఆయన చెప్పారు. హామీలు అమలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో అనుకున్నంతగా ప్రచారం జరగడం లేదన్నారు.

**పలువురి గైర్హాజరుపై సీఎం ఆగ్రహం**

కీలకమైన పీసీసీ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు, పీసీసీ ఆఫీస్ బేరర్లు హాజరు కాకపోవడంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి 57 మంది శాసనసభ్యులు మాత్రమే హాజరయ్యారు. సమావేశానికి రాని ఎమ్మెల్యేలు, పీసీసీ ఆఫీస్ బేరర్ల జాబితాను గురువారంలోగా తనకివ్వాలని పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు టి.కుమార్‌రావుకు సూచించారు. సమావేశం అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, అధికార ప్రతినిధి లోకేశ్ యాదవ్, గౌరీ సతీశ్ తదితరులు ప్రజాభవన్ ఆవరణలో సీఎం, ఉప ముఖ్యమంత్రుల ఫొటోలున్న ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం జూలై 18,2024

## తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా జ్ఞానేశ్వర్



అక్షరవిజేత,షాబాద్:
దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి,సుభాష్ రెడ్డి, శేఖర్,శ్రీనివాస్ రెడ్డి, జానీ మహమ్మద్ జానీ,కిషోర్ నాయక్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## తుని నియెజవర్గం తెలుగుదేశం పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం....

### ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు...

### యనమల దివ్య.



అక్షర విజేత కోటనందూరు
ఒకే మాట,ఒకే బాటలో పార్టీ శ్రేణులు ఐక్యతతో పని చేయాలని టీడీపీ పోలిట బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు క్యాడర్ కు దిశానిర్దేశం చేశారు.తుని మండలం తేటగుంటలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యనమల దివ్య అధ్యక్షతన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది.ముఖ్యఅతిధిగా విచ్చేసిన యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ అభివృద్ధే ఆలంబనగా అందురూ కలసికట్టుగా పనిచేయాలన్నారు.ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ ప్రజా అవసరాలు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు.ప్రాధాన్యతా ప్రకారం అన్ని పనులు చేస్తామన్నారు.గత వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి వెనుక ఉన్న అవినీతిపై ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు పెదిరెడ్డి చిట్టిబాబు పార్టీ సీనియర్ నాయకులు యనమల రాజేష్ ,సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్ చింతంనీడి అబ్బాయి , ఇనుగంటి సత్యనారాయణ, మల్ల గణేష్, నార్ల రత్నాజీ,కుసుమంచి సత్యనారాయణ, , కొయ్య శ్రీనుబాబు,పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, గాడి రాజబాబు, పోతల సూరిబాబు, చిటికెల నాకు శ్రీనివాసరావు, కొయ్య కేశవ్, కొయ్య సూరిబాబు, అంకంరెడ్డి రమేష్,అంకం రెడ్డి బుల్లిబాబుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం వేడుకలు.



అక్షర విజేత మందమర్రి
మొహరం వేడుకలు మందమరి పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మందమరి పాత బస్టాండ్, మార్కెట్, పాల చెట్టు యాపల్. అంగడి బజార్.ఏరియాలో ప్రజలు పెద్ద ఎత్తున పీరులను దర్శించుకొని కుడుకలు వేసి దస్తీలు కట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రాంతమంతా రద్దీగా మారింది భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం తో మార్కెట్ ఏరియా సందడిగా మారింది చిరు వ్యాపారులు కుడుకలు దస్తీలు ఇతర సామాగ్రిని విక్రయించారు. యువకులు పిరిలా వద్ద ఉన్న గుండం వద్ద పాటలు పాడుతూ . ఆడి మార్కెట్ ప్రాంతమంతా రద్దీగా మారింది భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం తో మార్కెట్ ఏరియా సందడిగా మారింది చిరు వ్యాపారులు కుడుకలు దస్తీలు ఇతర సామాగ్రిని విక్రయించారు. యువకులు పిరిలా వద్ద ఉన్న గుండం వద్ద పాటలు పాడుతూ . ఆడి పాడారు....

# ఆదివారం సంతలో సౌకర్యాలు ఎక్కడ?

- బురదతో దర్శనమిస్తున్న మైదానం
- ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు
- ఉక్కిరి బిక్కిరి చేస్తున్న దుర్వాసన
- కనిపించని డ్రైనేజీ సదుపాయం
- వర్షం వస్తే సంత గ్రాండ్ చిత్తు చిత్తడే
- ఆదాయం ఫుల్ సౌకర్యాలు జీరో
- ఏండ్లు గడుస్తున్న కనిపించని ప్రగతి





అక్షరవిజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:
ఈ ప్లాట్ ఫాం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తున్న.. ఆ ఫ్లాట్ ఫామ్ అభివృద్ధికి మాత్రం పాలకులు శ్రద్ధ చూపించకపోవడం బాధాకరం.. ఆదాయాన్నిచ్చే వనరును నిర్లక్ష్యం చేయడం విచారకరం.. వస్తున్న ఆదాయానికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించినట్లయితే ప్రభుత్వానికి ఆదాయమే రాకుండా మంచి పేరు కూడా వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ ఆ దిశగా పాలకులు అడుగులు వేయకపోవడం విమర్శలకు తావిస్తున్న పరిస్థితి నెలకొంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రతి ఆదివారం సంత మైదానం సమస్యలకు నిలయంగా నిలుస్తోంది. ఈ సంత ద్వారా మున్సిపాలిటీకి భారీగానే ఆదాయం తెచ్చిపెడుతున్నప్పటికీ మైదానంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం వచ్చిందంటే వినియోగదారులతో సంతలో జాతరను తలపించే విధంగా ఉంటున్న విషయం అందరికీ తెలిసింది. గ్రౌండ్లో ప్లాట్ ఫామ్ లు లేక వ్యాపారస్తులకు వినియోగదారులకు ఇబ్బందికరంగా ఉంటుంది. ఈ సమస్యపై మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకపోవడం విచారకరంతో పాటు బాధాకరం.

**వర్షం కురిస్తే సంత మైదానం చిత్తడే..**

వర్షాకాలం వచ్చిందంటే సంత మైదానంలో ఇక అవస్థలు వర్ణనాతీతం. భారీ వర్షం కురిసింది అంటే భూమి మొత్తం బురదమయంగా మారుతుంది. అంతేకాకుండా రొచ్చు రొచ్చు ఉండడం వల్ల ఆ సమయంలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉంటుంది. ఈనెల 14వ తేదీన ఆదివారం సంత ఉండడంతో శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి సంత ప్రాంతం అద్వానంగా మారడంతో పాటు బురదతో దర్శనమిస్తుంది. కనీసం దీనినైనా దృష్టిలో పెట్టుకొని బురదగా మారిన ప్రాంతాన్ని శుభ్రం చేసి సన్నధారతో కూడిన కంకర వేస్తే ఇటు వ్యాపారస్తులకు అటు వినియోగదారులకు కొంతమేరకు ఊరట నిచ్చే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

**సంత గ్రౌండ్లో మద్యం సీసాలు దర్శనం...**

అభివృద్ధితో కనిపించాల్సిన సంత అస్తవ్యస్తంగా ఉండడంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే సంత గ్రౌండ్లో ఖాళీ మద్యం సీసాలు పేరుకుపోయి ఉన్నా వాటిని తీయించే సమయం మున్సిపాలిటీ అధికారులకు లేదా అంటూ పలువురు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**ఎక్కడ చెత్త అక్కడే...**

కొత్తగూడెం మున్సిపల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆదివారం సంతలో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. వర్షాకాలం కావడంతో పేరుకుపోయిన చెత్తలో వరద నీరు ఇంకి గబ్బు కొడుతుంది. ఈ గబ్బులోనే వ్యాపారులు వ్యాపారం చేసుకోవాలా..?వినియోగదారులు గబ్బును పీల్చాల్సిందేనా అంటూ పలువురు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**సరైన డ్రైనేజీ సదుపాయం లేకనే అవస్థలు..**

ప్రతి ఆదివారం నిర్వహించే సంత మైదానంలో సరైన డ్రైనేజీ సదుపాయం లేనందున వర్షాకాలం సమయంలో ఇటు వ్యాపారులు అటు వినియోగదారులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ప్లాట్ ఫామ్ లు కూడా లేక సమస్యలకు నిలయంగా సంత గ్రౌండ్ నిలుస్తుందని జనం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారుల స్పందించి సంత మైదానాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**సంత అభివృద్ధిపై దృష్టి సారించాలి...**

కొత్తగూడెం సంత ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్న ఆసంత ప్రాంతం అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం సహించరానిదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అసహనం వ్యక్తం చేశారు.వర్షాకాలంలో సంత మైదానం అద్వానంగా మారుతుందని అన్నారు. నేడు సొంత ఉండడం వల్ల కురుస్తున్న వర్షాల వల్ల గ్రౌండ్ అంతా బురద మయంగా మారిందని పేర్కొన్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే మైదానం ప్రాంతంలో కంకర వేసి చుట్టూ ఫినిషింగ్ చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలా జరగకుండా ఉండాలంటే మైదానం ప్రాంతంలో కంకర వేసి చుట్టూ ఫినిషింగ్ చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మున్సిపాలిటీ మున్సిపాలిటీకి ఆదాయాన్ని తెచ్చి పెడుతున్న సంత అభివృద్ధి గురించి పట్టించుకోకపోవడం బాధాకరమని కోట శివ శంకర్ మండిపడ్డారు.

# ఏడుపాయల్లో గురు పౌర్ణమి మహోత్సవాలు

## శని,ఆదివారాలు రెండు రోజుల పాటు మహా యజ్ఞ-యాగములు





అక్షరవిజేత, పాపన్నపేట
తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి పుణ్యక్షేత్రంలో పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా ఈ నెల 20, 21 తేదీలలో రెండు రోజులపాటు శ్రీ వనదుర్గా భవాని ప్రీత్యర్థం శ్రీ గురుదత్త యగసహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గా మహావిద్య, యాగ మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఏడుపాయల ఆలయ పాలక మండలి చైర్మన్ ఎస్ బాలాగౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్-ఏడుపాయల ఆలయ కార్య నిర్వహణ అధికారి డి కృష్ణ ప్రసాద్, క్రతు నిర్వాహకులు చండీ పీఠం శ్రీ మాత చారిటబుల్ ట్రస్ట్ త్రిషక్యాత్మక పరమ శివానందులు కొంకపాక రాధాకృష్ణమూర్తి- సీతా కుమారి లు తెలిపారు. కంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో-రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి శుభాశీస్సులతో సకల జన సంరక్షణార్థం, షడ్విధ ఈతి బాధ నివారణార్థం,విశ్వ మానవ కళ్యాణం కొరకు, పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా శని ఆదివారాల్లో ఏడుపాయల వనదుర్గాదేవి సన్నిధిలో మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20 శనివారం ఉదయం మంగళవాయిద్యం, వన దుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకం, విశేష అలంకరణ, వనదుర్గాదేవి అమ్మవారికి సారే సమర్పణ, తీర్థప్రసాద వినియోగములు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, రిత్విక్ కరణం, దీక్షాధారణ, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, త్రిశక్త్యాత్మక, చండి వనదుర్గా పూజ ప్రధాన కలశ స్థాపనలు, అనుస్థానములు, పారాయణలు జరుగుతాయన్నారు. సాయంత్రం అగ్ని మధనం, అగ్ని ప్రతిష్టాపనలు, ప్రధాన హెూమములు, గణపతి, సౌర నరసింహ, రుద్ర వనదుర్గ మహా విద్య యాగములు, రాత్రి 8 గంటలకు మహా నివేదన, మంత్రపుష్ప నిరాజనంలో తీర్థ ప్రసాద వినియోగములు ఉంటాయన్నారు. రాత్రి నుండి ఉదయం వరకు లక్ష్మి బీజ సంపుటిత, అహెూరాత్ర శ్రీ సూక్త పారాయణములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం మంగళ వాయిద్యం, వనదుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకం,విశేష ఫలముల అలంకరణ, ఉదయం ప్రాతః కాల అర్చన,పూర్వక ఉత్తరాంగ సహిత వనదుర్గా షడ వరనార్చనలు, శక్తి పంచాయతన, పూర్వక శ్రీ దత్త యాగం, మహా పూర్ణాహుతి, సుహాసిని పూజ, వటుక పూజ, బాల పూజ, దంపతీ పూజ, అవబృందం, ఆశీర్వచనం యజ్ఞ ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించబడునని తెలిపారు. రెండు రోజులపాటు గణపతి అర్చన, సూర్య నమస్కారములు, లక్ష్మీ నరసింహ పారాయణం, మహన్యాస పూర్వక, నవగ్రహ, పాశుపత రుద్రాభిషేకములు, వనదుర్గా మహా విద్య, పారాయణలు జరుగుతాయన్నారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి నిర్వహించే యాగములలో పాల్గొని యజ్ఞ ప్రసాదములు స్వీకరించి తరించాలని ఆలయ చైర్మన్ ఎస్ బాలాగౌడ్, డిప్యూటీ కమిషనర్- ఆలయ ఈఓ డి కృష్ణ ప్రసాద్, క్రతు నిర్వాహకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి- సీతా కుమారి లు విజ్ఞప్తి చేశారు.

# వీది కుక్కల దాడిలో ఏడాదిన్నర పసిబాలుడి మరణానికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలి

**- జవహర్ నగర్ ప్రజాసమస్యల సాధన కమిటిలోని ప్రజాసంఘాలు.**

**- బాధిత కుటుంబానికి 20 లక్షల ఏక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్.**





అక్షర విజేత జవహర్ నగర్ కాప్రా

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏడాదిన్నర విహాన్ అనే పసిబాలుడు పై మంగళవారం రోజు సాయంత్రం వీధి కుక్కలు దాడి చేశాయి. నోట కరుచుకొని సుమారు వెయ్యి గజాల వరకు ఈడ్చికెళ్ళి, తల పై పొర వేంట్రుకలతోసహా ఊడిపోయి, తలలోని మెదడు కొంతబాగం భయటపడి చనిపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ్ కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు, స్థానిక పాలకవర్గం, అధికారులు నైతిక బాధ్యత వహించాలని జవహర్ నగర్ ప్రజా సమస్యల సాధన కమిటీలోని అభ్యదయ రచయిత ఎస్.కె.మీరా, కార్మిక మహిళా సమాఖ్య షేక్ మస్తాన్ బీ, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామీక స్పందన) షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్ తదితరులు పాత్రికేయులకు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. సిద్దపేట జిల్లా, మిరిదొడ్డికి చెందిన భరత్, వెంకటలక్ష్మి అనే దంపతులకు ఇద్దరు ఆడపిల్లల తర్వాత పుట్టిన విహాన్ అనే ఏడాదిన్నర గల మగ సంతానం అని గుర్తుచేశారు. బతుకు తెరువులో బాగంగా మేడ్చల్, కాప్రా పరిధిలో గల జవహర్ మున్సిపల్ కార్పోరేషన్, 28 డివిజన్, ఆదర్శ్ నగర్ కాలనీలో 2024, జూలై-16, చీకటిపడుతున్న వేళ, 7 గంటల ప్రాంతంలో జరిగిందని అన్నారు. ఇంటి గేటు వద్ద వరకు ఆడుకుంటూ వచ్చిన పసిబాలుడిపై సుమారు 10-15 వీధి కుక్కలు ఒకేసారి దాడి చేసి, పొట్టన పెట్టుకున్న కుక్కలపై మూడు నెలల కిందటనే స్థానిక భస్తీ ప్రజలు మున్సిపల్ కమీషన్ ద్రుష్టికి తీసుకెళ్ళారని గుర్తుచేశారు. ఈ కాలంలో పాదచారులు, వృద్దులు, మహిళలు కుక్కల గాట్లకు బలైయ్యారని గుర్తుచేశారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేడు ఒక పసికందు ప్రాణాలు పోవడానికి కారణ మయ్యారని ఆగ్రహించారు. అక్కడి చికేన్ షాపుల నుండి వెదజల్లే చెత్త వల్ల అపరిశుభ్రత, దుర్గంధం, వీధి లైట్లు లాంటి కనీస మౌళిక వసతులు కూడ లేకపోవడం వలన కూడ పసి ప్రాణం పోవడానికి మరోకారణంగా వెల్లడించారు. అంతేగాక వికలాంగుల కాలనీలో చివరగా ఉన్న ఆదర్శ్ నగర్ చాలా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతం అవ్వడం వలన కొందరు యువవకులు గుంపులు గుంపులుగా చేరి మధ్యం, గంజాయి సేవించే బ్యాచుల వలన సాయంత్రం ఆరు దాటంగానే ఎవరుకూడ ఇళ్ళ నుండి భయటకు వచ్చేవారు కాదని అన్నారు. అందువల్ల కూడ ఈ పసిబాలుడి ప్రాణం పొయ్యిందని తెలియజేశారు. వెంటనే స్థానిక భస్తీ ప్రజలకు గంజాయి, మధ్యం సేవించ్చేవారి నుండి తగిన భద్రతోపాటు, మౌళిక సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు యుద్ద ప్రాతిపదికన చ్ఛేపట్టి, సంబందిత బాధిత కుటుంబ సభ్యుల తల్లిదండ్రులకు 20 లక్షల ఆర్థిక నష్టపరిహారం, ఒకరికి మున్సిపల్ కార్పోరేషన్ లో ఉద్యోగం, ఒక డబుల్ బెడ్ రూం గాని లేదా 120 గజాల ఒక ప్లాటును కేటాయించాలని, తక్షణం అంత్యక్రియల కింద ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయాలని మీరా, మస్తాన్ బీ, శివబాబు, షేక్ షావలి, మల్లేష్ డిమాండ్ చేశారు.

# కులగణనకు డెడికేషన్ కమిటీని ఏర్పాటు చేయాలి

**- గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్**



అక్షర విజేత మరిపెడ:

కుల గణనకు తక్షణమే డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి కులగణన నిర్వహించి బి.సి రిజర్వేషన్లు పెంచాలని గోపా మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ అన్నారు. విధానాలను రూపొందించి మార్గదర్శకాలు విడుదల చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టడానికి తెలంగాణ రాష్ట్రంలో ఒకటి రెండు నెలల్లోనే మొత్తం గణాంకాలు సేకరించడానికి అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి అధునాతన సాంకేతిక విధానం అందుబాటులో ఉందన్నారు. గతంలో 2014 సంవత్సరంలో సమగ్ర కుటుంబ సర్వే ఒక్కరోజు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు దక్కుతుందని అన్నారు.ఎందరో సమర్ధత గల అధికారులు,ఉద్యోగులు సమగ్ర కులగణన చేపట్టడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా ఒకటి,రెండు నెలలోనే సంపూర్ణంగా చేసే అవకాశం ఉందని అన్నారు.కర్ణాటకలో గాని,ఆంధ్రప్రదేశ్లో గాని కులగణన చేయడానికి ఒకటి రెండు నెలలు పట్టిందని 13 కోట్ల జనాభా గల బీహార్లో సైతం మూడు నెలల సమయం పట్టిందన్నారు.మూడున్నర కోట్ల జనాభా కలిగిన తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ సమయంలో చేపట్టడానికి చాలా అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

# మరికల్ ఎంపీడీవో కు వినతి,



అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:


మరికల్: నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గజ్జలమ్మ దేవాలయం, కథల్ హుసేని దర్గా వద్ద పక్కన గల గ్రామకంతం స్థలంలో గ్రామానికి చెందిన వ్యక్తి గ్రామ కంతం భూమి ఆక్రమించుకున్నారని గ్రామస్తులు మరికల్ మండల ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని ఇంటికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లను పరిశీలించాలని మండల ఎంపీడీవోను మాధవరం గ్రామస్తులు కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇంటి స్థలం కు సంబంధించిన డాక్యుమెంటు కాపీలను పరిశీలించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి ఆదేశించారు.కార్యక్రమంలో గ్రామస్తులు ఆంజనేయులు, భీమన్న,నర్సింలు, సి.హెచ్. వెంకటన్న,రఘుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన పీర్ల పండుగ....

**-పండగ వైభవాన్ని చూడడానికి ప్రజల ఆసక్తి,**

**-బొడ్డెమ్మలు,కోలాటలు వేస్తూ గ్రామ గ్రామాల్లో పండుగ సందడి,**







మరికల్: నారాయణపేట జిల్లా

మరికల్ మండలంలోని మాధ్వార్,ఎలిగండ్ల,తీలేరు, మరికల్, లో భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ ఎంతో సంతోషంగా ప్రారంభమయ్యాయి.మతసామరస్యానికి ప్రతిగా నిలిచే పీర్ల పండుగను హిందూ,ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు.ఇంత ఘనంగా జరిగే మొహరం పండుగ మరికల్ గ్రామస్తులకే కాకుండా, బంధువులు సైతం పెద్ద ఎత్తున వస్తూ జరుపుకున్నారు.దీంతో గ్రామంలో ఈ వారం రోజులు పండగ వాతావరణం నెలకొన్నది ప్రతి ఏటా అనవైతిగా గ్రామంలో చావడీలలో పీర్లను కూర్చోబెట్టి ఈ వారం రోజులు పూజలు నిర్వహిస్తూ ఉంటారు. గత సంవత్సరం వారు కోరుకున్న కోరికలు నెరవేరితే స్వామివారికి మొక్కలు తీర్చుకుంటారు. అంతేకాకుండా గ్రామస్తులంతా పెద్ద ఎత్తున వారం రోజులపాటు సవారి రోజు డప్పు,దరువులు, ఆట పాటలు ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ సవారీ రోజు ఈ కార్యక్రమాలు అందరినీ అలరిస్తాయి. అదేవిధంగా పీర్లు ఊరేగింపుగా గ్రామపురవీధులలో తిప్పడం సంప్రదాయం, పీర్లు వస్తున్న సమయంలో భక్తులు ఊదు కడ్డీలు, చక్కెర, బెల్లం ముద్దలు, కానుకలుగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు.ఈ ఉత్సవాలు ముగింపు అన్ని పీర్ల సవారి కార్యక్రమం ఉదయం కనుల విందుగా ఉంటుంది. ముగింపు రోజు సాయంత్రం బేదభిప్రాయాలు లేకుండా కుల,మతాలకు అతీతంగా జన జాతరల తరలివెళ్లి పీర్లను భావి వరకు సాగనంపి,అల్విదా, అంటూ తిరిగి వస్తారు. ఏది ఏమైనా కులమతాలకు అతీతంగా జరిగే ఈ పండుగ శాంతికి, సామరస్యానికి ప్రతీక గా నిలుస్తా ఉన్నది, ఈ పీర్ల పండుగ బుధవారం రోజు తో ముగిసింది.

# అమ్మ మాట - అంగన్వాడి బాట.... సూపర్వైజర్ మహేశ్వరి...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోనీ 6 వ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిడిపిఓ సరోజ,మరికల్ మండల సూపర్వైజర్ మహేశ్వరి, పోషణ్ అభియాన్ కో-ఆర్డినేటర్ రాజేష్ కుమార్ గౌడ్, మరికల్ వివిధ కేంద్రాల అంగన్వాడి టీచర్లు భారతమ్మ,చంద్రకళ, లక్ష్మీదేవి,బాలమణి, సుమిత్ర,బాలమ్మ,శైలజ, హైమావతి, పుష్ప, ఆయాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు ర్యాలీలో పాల్గొనడం జరిగింది.



# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి తిరిగి అప్పగించిన ఎస్ఐ మధుబాబు.



అక్షర విజేత బోనకల్ : నేడు సెల్ ఫోన్ అనేది మన జీవితంలో భాగమయింది. అలాంటి సెల్ ఫోను పోగొట్టుకుంటే మనకు కావలసిన వారి ఫోన్ నెంబర్లతో పాటు, అందులో నిక్షిప్తమై ఉన్న మధుర జ్ఞాపకాలు కూడా పోగొట్టుకుంటాం. అలా సెల్ ఫోన్ పోగొట్టుకొని బాధపడే వారి కోసం తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో కొత్త యాప్ ని క్రియేట్ చేసి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను ట్రేస్ చేయడం జరుగుతుంది.మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ గల సెల్ ఫోన్ ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐఈఆర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రెస్ చేసి బుధవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది. తను. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో మైనర్ బాలుడు మృతి....
# కారును నడుపుతున్న మైనర్ పై, కారు ఓనర్ పై కేసు నమోదు.

అక్షర విజేత, శంకర్ పల్లి

శంకర్ పల్లి మండల పరిధిలో ప్రమాదానికి గురైన కారు. శంకర్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి కి చెందిన నలుగురు మైనర్ పిల్లలు కలిసి క్రికెట్ అడుతామని ఇంట్లో చెప్పి క్రికెట్ ఆడకుండా బిసోల్ల అశోక్ కుమార్ కి చెందిన టయోటా ఇటియోస్ కారు ఏపీ 28 డిక్యూ 1238 నెంబర్ గల కారును ఒక మైనర్ అట్టి కారును నడుపుకుంటూ మోకిలా వైపు వెళ్ళి మోకిలా మస్జిద్ దగ్గరలో మరొక మైనర్ ని కారులోఎక్కించుకుని అక్కడి నుండి మహారాజ్ పేట్ కి వెళ్లి మహారాజ్ పేట్ లో మరొక మైనర్ ని కలిసి అతనితో కొద్దిసేపు మాట్లాడి మహారాజ్ పేట్ నుండి తిరిగి వస్తూ మోకిలలో ఎక్కించుకున్న మైనర్ ని దింపేసి ఉదయం 6 గంటల ప్రాంతంలో శంకర్ పలికి వస్తుండగా కారు నడుపుతున్న మైనర్ అట్టి కారును అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడం వలన డివైడర్ పక్కన గల ఒక రాయి మీదకు కారు ఎక్కడ వలన కారు కంట్రోల్ అవ్వక సుమారు 50 మీటర్ల వరకు స్పీడ్ అవుతూ వెళ్లి పక్కన గల ఒక గోడను ఢీకొట్టి మళ్లీ రోడ్డు మీద వచ్చి పడినది. ఇట్టి యాక్సిడెంట్లో ఒక మైనర్ వ్యక్తి తలకు బలమైన దెబ్బ తగలడంతో ఆ మైనర్ వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కారులో ఉన్న మిగతా ముగ్గురు మైనర్ వ్యక్తులకు చేతులకు, వీపు వెనక భాగంలో, చేతి వేళ్ళకు, గదవకు, కను బొమ్మల పై, భుజాలకు, మూగ దెబ్బలు తగిలాయి. ఇట్టి ప్రమాదానికి కారును అతి వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి యాక్సిడెంట్ కు కారణమైన మైనర్ వ్యక్తి మీద, కారు ఓనర్ అయిన బీసోల్ల అశోక్ కుమార్ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శంకర్ పల్లి పోలీసులు తెలిపారు.

# ఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

అక్షర విజేత, రాయికల్:

సనాతన ధర్మం లో గురువుకు విశిష్ట స్థానం ఉన్నదని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ ఖండ ప్రముఖ్ లు పందిరి లక్ష్మీ నర్సయ్య,శివకుమార్ కార్యక్రమంలో అన్నారు. రాయికల్ మండలంలోని దావన్ పల్లి, కుమ్మరిపల్లి గ్రామాల ఆర్.ఎస్.ఎస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ గురుపూజ కార్యక్రమానికి ప్రధానవక్తలుగా పాల్గొని మాట్లాడుతూ సనాతన హిందూధర్మ పరిరక్షణ, విశ్వగురు భారత్ ధ్యేయంగా సంఘం పని చేస్తున్నదని, హిందూ గురుపరంపర విశ్వానికి ఆదర్శమని, వ్యాసగురుపౌర్ణమి ప్రత్యేకతను వర్ణించారు. సనాతన ధర్మానికి, త్యాగానికి, సమర్పణ భావానికి ప్రతీక అయిన భగవాధ్వజాన్ని (కాషాయ ధ్వజాన్ని) ఆర్.ఎస్.ఎస్ గురువుగా స్వీకరించి ఆరాధిస్తుందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 2025 సంవత్సరం నాటికి శత జయంతోత్సవాలను జరుపుకుంటుందని ,సంఘం వ్యక్తి ఆధారితంగా కాకుండా సనాతన ధర్మ సిద్ధాంతం, తత్త్వం ఆధారంగా నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తుందని అన్నారు. 1925 వ సం : విజయదశమి రోజున రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను సంఘనిర్మాత, యుగదృష్ట డాక్టర్ కేశవరాంబలేరాం పంత్ హెడ్గేవర్ (డాక్టర్ జి) ప్రారంభించారు. నేటికీ దేశంలో శాఖోప శాఖలుగా విస్తరించిందన్నారు .ప్రతీ స్వయం సేవక్ రోజుకు ఒక గంట సేపు



నిత్యం శాఖలో పాల్గొని జాతీయ భావాలు కలిగిన వ్యక్తిగా నిర్మితమౌతు, సనాతన ధర్మ పరిరక్షణ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యస్.టి సెల్ నియోజకవర్గ ఇంచార్జి బానావత్ తిరుపతి నాయక్, సురేందర్, గంగాధర్ , రాములు, లోకేష్ , బలరాం రాజు, సంఘ కార్యకర్తలు, స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గంనార్సింగి మున్సిపాలిటీ మంచిరేవులలో 50 లక్షలు, 10 లక్షల వ్యయం తో సీసీ రోడ్డు పనులను నార్సింగి మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్,కౌన్సిలర్ లంకల పద్మ వీర రెడ్డి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ నర్సింగ్ మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ప్రెసిడెంట్



శ్రీరాములు, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ ,రవి, శ్రీనివాస్,యూత్ సభ్యులు థామస్,శశిధర్ రెడ్డి,కిరణ్ ప్రశాంత్ రెడ్డి,రాజు గౌడ్, జయరాజు , ప్రశాంత్ రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బొండాడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం...

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు..**

**-ఛాంబర్ అధ్యక్షులు రాంపండును సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు...**

**-ఇప్పటికే 80 శాతం పూర్తి .. రెండేళ్లల్లోనే పూర్తి చేద్దాం...**

అక్షరవిజేత,భీమవరం:

భీమవరం ఇలవేల్పు అయిన శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి స్వర్ణ వస్త్రానికి అందరి సహకారం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బోండాడ వారి విడిది విల్లులో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బోండాడ రామ్మోహన్ రావు (రాంపండు)ను బోండాడ వెల్పేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఇప్పటికే మావుళ్ళమ్మ అమ్మవారికి 80 శాతం వరకు స్వర్ణ వస్త్రం పూర్తి అయ్యిందని, మిగిలిన భాగాన్ని రెండేళ్లల్లోనే పూర్తి చేద్దామని, దీనికి మీరంతా సహకరించాలని అన్నారు. భీమవరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, పనులను కూడా వేగవంతంగా చేస్తున్నామని అన్నారు. మెట్రో సిటీలకు దీటుగా భీమవరాన్ని అభివృద్ధి చేస్తామని అంన్నారు. ఛాంబర్ అధ్యక్షులు రాంపండు మాట్లాడుతూ దాతలను సమీకరించి ఏడాదిన్నార లోపే అమ్మవారి స్వర్ణ వస్త్రాన్ని పూర్తి చేస్తామని అన్నారు. బొండాడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొండాడ సుబ్బారావు, కుమార వెంకటరత్నం మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి మా వెల్ఫేర్ అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందుండి సహకారం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి వినయ్, సభ్యులు బంగారాజు, మాణిక్యం గుప్తా, వెంకన్న గుప్తా, నాగభూషణం, వెంకటేశ్వరరావు, శ్రీనాథ్, విశ్వనాథం, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్,





వబిలిశెట్టి రామకృష్ణ, ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, భీమాల శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ లో ఘనంగా మొహర్రం





అక్షర విజేత,షాబాద్

మండల కేంద్రంలో మొహర్రం పండగ ఘనంగా జరిగింది.కుమ్మరి గూడ,పటేల్ గూడ, గ్రామంలోని పీర్లు షాబాద్ మండల కేంద్రానికి తీసుకువచ్చి హిందూ ముస్లింలు కలిసి సోదర భావంతో అలావు ఆడుతూ,పాటలు పాడుతూ నృత్యం చేశారు.మహిళలు బతుకమ్మలు ఆడుతూ,పాటలు పాడుతూ పండగను ఘనంగా జరుపుకున్నారు.అలాగే మండలం లోని అన్ని గ్రామాలలో ఘనంగా హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలసి మధ్యాహ్నం నుంచి ఈ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొహర్రం పండగను విజయవంతం చేశారు.

# మేయర్ లతా ప్రేమ గౌడ్ ని సన్మానించిన షిరిడి సాయిబాబా నగర్ కాలనీ ప్రజలు



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ షిరిడి సాయిబాబా నగర్ కాలనీలో కాలనీకి సంబంధించిన పనులు కూడా 90% పూర్తి కావడంతోటి కాలనీవాసులు అందరు కలిసి మేయర్ లతా ప్రేమ గౌడ్ ని సన్మానించారు. అలాగే ఇంకా మిగిలిపోయినటువంటి చిన్న చిన్న పనుల పూర్తిచేయాలని మేయర్ ను కోరారు.

# అశ్రం ఆకృతి ఆధ్వర్యంలో చెవు ముక్కు గొంతు పరీక్షలు
# నార్సింగ్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం నర్సింగ్ మున్సిపాలిటీ కోకాపేట్ వార్డు ఆఫీస్ లో అశ్రం ఆకృతి ఆధ్వర్యంలో చెవు ముక్కు గొంతు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నార్సింగ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు, కౌన్సిలర్స్ జి శివారెడ్డి ఏ దుర్గేష్ యాదవ్ దాస్ రామ్ నాయక్ ఫహీం బాయ్ శానిటైజర్ సూపర్వైజర్ మైపాల్, డాక్టర్స్ శివరాములు, నరేష్, వెంకటరమణ,శ్రీనివాస్ శరత్, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ ఏఈఓ గంగా శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలి

**బాసరలో సస్పెండ్ ఐనా తీరు మారలే**

**మల్లన్న ఆలయ కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు**

**తోటి ఉద్యోగులపై దాడులకు పాల్పడుతున్న వైనం**

**సెలవు పెట్టకుండా విహారయాత్రలు చేసిన కూడా చర్యలు లేవు**

**గొలుసు మాయం ఘటనలో గంగా శ్రీనివాస్ ను విచారించాలి**

**విచారణ జరిపి శాశ్వతంగా తొలగించాలి**

**సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి**



అక్షర విజేత, కొమురవెల్లి:
సిద్దిపేట జిల్లా లోని కొమురవెల్లి మల్లన్న ఆలయ ఏఈవో గంగా శ్రీనివాస్ ను సస్పెండ్ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ ఆలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న గంగా శ్రీనివాస్ గతంలో బాసర ఆలయంలో డబ్బులు వాడుకొని అవినీతి కి పాల్పడితే దేవాదాయ శాఖ అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు. పైరవీలు చేసి తిరిగి ఉద్యోగంలో చేరి కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చాడని ఇక్కడ కూడా ఆలయ కాంట్రాక్టర్ల ను బెదిరిస్తూ కమిషన్లు వసూలు చేస్తున్నాడన్నారు. ఇటీవల సెలవు పెట్టకుండా విహారయాత్రలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లి వచ్చిన అనంతరం హాజరు పుస్తకంలో విధులు నిర్వహించినట్టు సంతకాలు చేశాడని తెలిపారు. సాక్షాత్తు ఆలయ ఈవో బాలాజీ ముందే తోటి ఉద్యోగి పై భౌతిక దాడికి పాల్పడ్డాడని, మల్లన్న జాతర సమయంలో వివీఐపీ పాసులను అమ్ముకొని పట్టుబడ్డాడని తెలిపారు. అతనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. మంగళవారం జరిగిన హుండీ లెక్కింపులో వచ్చిన బంగారు గొలుసు మాయమై చెత్త బుట్టలో దొరికిన సంఘటనలో ఏఈఓ గంగ శ్రీనివాస్ పాత్ర ఉందంటూ ఆరోపించారు. ఆయన టేబుల్ దగ్గర ఉన్న సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు ఆయనను విచారించాలని డిమాండ్ చేశారు. ఆలయంలో గంగా శ్రీనివాస్ ఇన్ని తప్పులు చేస్తు అవినీతికి పాల్పడుతున్న ఈవో బాలాజీ అతనిపై చర్యలు చేపట్టకుండా సహకరిస్తున్నాడని మండిపడ్డారు. ఇతనిపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కి ఆ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. వెంటనే ఇతనిపై విచారణ చేపట్టి శాశ్వతంగా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తేలు ఇస్తారి, తాడూరి మల్లేశం, వుల్లంపల్లి సాయిలు, బక్కెల్లి బాలకిషన్, నాయకులు సార్ల యాదయ్య, కరోళ్ల ఎల్లయ్య, ఎండి గోరెమియ, శ్రవణాచారి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా శ్రీదేవి- భూదేవి సమేత శ్రీ ఆనంతపద్మనాభ స్వామి

**స్వామివారికి సహస్ర కమళార్చన**

**వైభవంగా తొలిఏకాదశి వేడుకలు**

**దర్శించుకున్న భక్తజనం**



రావికోటి కుటుంబసభ్యులు స్వామి వారలను వివిధరకాల

అక్షరవిజేత, పాపన్నపేట
పాపన్నపేట మండలపరిదిలోని నాగసానిపల్లి గ్రామము లో కొలువుదీరిన శ్రీదేవి-భూదేవి శ్రీ ఆనంతపద్మనాభ స్వామి వారి ఆలయంలో తొలిఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం ఉదయం ఆలయ అనువంశిక ధర్మకర్తలు, అర్చకులు రావికోటి రామశర్మ, సదాశివశర్మ,శ్రీనివాసశర్మ, శంకర్ శర్మ,శ్రీనాథశర్మ, పూలతో అత్యంత సుదరంగా పట్టు వస్త్రాలతో అలంకరించి సహస్ర కమళార్చనతో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ గర్బాలయంలో శ్రీ ఆనంతపద్మనాభ స్వామివారి కి ప్రత్యేక విశేషాలంకరణ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఆనంతపద్మనాభ స్వామివారిని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాదవానంద సరస్వతీ స్వామి దర్శించుకొని హారతి,పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రీ ఆనంతపద్మనాభ స్వామివారి ని దర్శించుకొని తరించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలును , స్వామి వారి అనుగ్రహాన్ని అందజేశారు.

# ఈనెల 18న 2 లక్షల రుణమాఫీ బ్యాంకులో జమ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



అక్షరవిజేత, దేవరకొండ
2023 వ సంవత్సరంలో రుణం తీసుకున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ఈనెల 18న రుణమాఫీ రైతులకు ,రైతంగానికి ఇచ్చిన మాటపై నిలబడి రైతు యొక్క రుణమాఫీ చేయడం జరుగుతుంది ఈనెల 18న రైతులు పండుగగా చేసుకోవాలి ఆరు లక్షల 70 వేల రేషన్ కార్డులు లేని వారు కూడా అర్హులే . రేషన్ కార్డు కుటుంబం గుర్తింపు కోసమే అని అన్నారు ఈనెల 18న సాయంత్రం నాలుగు గంటలకు రైతు అకౌంట్లో జమకానున్న రుణమాఫీ మొదట విడత ఒక లక్ష రూపాయలు జమకానున్నాయి. రైతు భరోసా హామీ ఇచ్చిన సందర్భంగా రేవంత్ రెడ్డి సభ వేదిక ద్వారా రైతు భరోసా 7,500 ఇవ్వనుందని ,ఆగస్టు 15న అమలు చేయబోతుందని. గత ప్రభుత్వం ఎన్నో బూటక మాటలు చెప్పి 26 వేల కోట్లు దుర్వినియోగం జరిగింది .గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన తప్పిదాలు జరిగాయి. నిజమైన రైతంగానికి సంవత్సరానికి 15 వేల రూపాయలుచొప్పున అందజేయనున్న మా ప్రభుత్వం .113కేవీ నాలుగు సబ్ స్టేషన్లు త్వరలో ఏర్పాటు కానున్నాయి. గాజి నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ మేడారం పీఏ పల్లి, మల్లారెడ్డిపల్లి113 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ లు త్వరలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# సంజీవరెడ్డి భవన్ లో ఐ యన్ టీ యు సీ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**- కొండా పద్మ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలగా నియామకం**

**- జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ గా వీసరి అంజయ్య గా నియామకం**





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
స్థానిక సంజీవ్ రెడ్డి భవన్ లో ఐ యన్ టీ యు సీ జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. కొత్త సీత రాములు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ ని నమ్ముకొని ఉన్న ప్రతి కార్యకర్తలకు జిల్లా కమిటీ అండగా ఉంటుంది. యూనియన్ లో సమూచిత స్థానం కల్పిస్తుంది. వారం రోజులో కమిటీ ని ఏర్పాటు చేసి, మండల కమిటీ లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐ యన్ టీ యు సీ కార్యకర్తలు ఎవ్వరు గొడవలకు పోవద్దని, సీతారాములు ఏర్పాటు చేసిన కమిటీ నే అమలు అవుతుందన్నారు. తరువాత మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కొండా పద్మ కు నియామాక పత్రం అందజేశారు. అలాగే జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ (సోషల్ మీడియా ) గా వీసరి అంజయ్య కు నియామక పత్రంఅందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు యమ్. డి. వై. పాషా, నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, గజ్జి సూర్య నారాయణ, అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు పద్మ, భవాని వివిధ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, పోతగాని రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# న్యాయ వ్యవస్థ, చట్టాలపై ప్రజల్లో చైతన్యాన్ని తేవాలి మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు



అక్షర విజేత, రాయికల్:
న్యాయ వ్యవస్థ పై న్యాయవాదులు ప్రజల్లో నమ్మకం పెంచాలని రాయికల్పురపాలక సంఘంచైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.బుధవారంఅంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులైన కొత్తపెల్లి రంజిత్,బొల్లె రమేష్,అల్లే పురుషోత్తం,అల్లే వనిత,మచ్చ శేఖర్,చిట్యాల నిఖిల్,మాచర్ల స్వప్న, శ్రీలక్ష్మి లను శాలువా, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్లు హనుమాన్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలను ప్రజలకు వివరిస్తూ, న్యాయస్థానాలలో న్యాయం కోసం పోరాడాలన్నారు. న్యాయం కోసం వచ్చిన ప్రజలకు అండగా ఉండి న్యాయ సలహాలు అందించి న్యాయం జరిగేలా పోరాటం చేయాల్సిన బాధ్యత లాయర్ల కె ఉందన్నారు.న్యాయవ్యవస్థ ,చట్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. అల్లే పురుషోత్తం,అల్లే వనిత లు ఇద్దరు న్యాయవాదులు ఒకే కుటుంబంలో ఉండటం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్.సి మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి,కోశాధికారి కట్లనర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరిగంగాధర్,బొమ్మకంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో యువకుడి దారుణ హత్య




అక్షర విజేత, నిజామాబాద్ క్రైం : నగరంలోని వినాయక్ నగర్ లో ఓ యువకుడు దారుణ హత్యకు గురైన ఘటన బుధవారం ఉదయం వెలుగు చూసింది. నగర సిఐ నరహరి తెలిపిన ప్రకారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వినాయక నగర్ లో ఒక షాపు ముందు పడి ఉన్నది అని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించి చూడగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తలమీద కొట్టడంతో అక్కడికక్కడే చనిపోయి ఉండవచ్చునని గుర్తించారు. మృతుడి వివరాలు సేకరించగా బీహార్ కు చెందిన ఆనంద్ బిహారి పాండే(22) గుర్తించామన్నారు. పూలాంగ్ లోని అంగిటీ వద్ద నూతనంగా నిర్మిస్తున్నటువంటి ఒక భవంతిలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారని తెలిసింది. మంగళవారం రాత్రి తలనొప్పిగా ఉందని మెడికల్ షాప్ కి వెళ్లి మందులు తీసుకొస్తానని వాళ్ళ రూమ్మేట్ లతో చెప్పి బయటికి వెళ్లాడన్నారు. అయితే మృతుడు వైన్ షాప్ నందు మద్యం సేవించి తిరిగి వారి రూమ్ కి వెళ్లలేదని తెలిసింది. హత్యకు గల కారణాలు తెలియరాలేదని, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. కేసు నమదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



అక్షరవిజేత,రాయికల్ : రాయికల్ పట్టణానికి చెందిన ఇమ్మడి విజయ్ కుమార్– హరిణి ల కుమారుడు హశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాయికల్ మండలంలోని వడ్డలింగాపూర్ గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం, నూనె, పప్పు, సబ్బులు కూరగాయలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు అయ్యే ఖర్చుతో ఒక నిరుపేద కుటుంబానికి సహాయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కడకుంట్ల జగదీశ్వర్, చింతకుంట సాయికుమార్, యాచమనేని కిరణ్, భూక్యగంగాధర్ నాయక్, భూక్య రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులను నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డి: ప్రత్తిపాటి

## ప్రత్తిపాటిని సత్కరించిన చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు

అక్షర విజేత చిలకలూరిపేట

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులను మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్థాయిలో నమ్మించి మోసం చేసిన వ్యక్తి మరొకరు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అంతకు ముందు వరకు ప్రగతిరథ చక్రాలుగా ఉన్న ఆర్టీసీ జగన్ దెబ్బతో రోడ్డున పడే దుస్థితి దాపురించిందని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించారన్నారు. విలీనం పేరిట కూడా ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలను కాలరాసి వారు కోలుకోలేని విధంగా దెబ్బ తీసిన దుర్మార్గుడు జగన్అని మండిపడ్డారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు బుధవారం ప్రత్తిపాటి పుల్లారావును ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే స్పందించారని ఆయనకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. భారీ గజమాలతో పాటు శాలువతో ప్రత్తిపాటిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ఆర్టీసీకి నూతన జవసత్వాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందన్నారు. కొత్తబస్సులు, సర్వీసుల పెంపు, కార్మికుల ప్రయోజ నాల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ప్రణాళికలతో ఉన్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీకి మరింత ఆదరణ, ఆదాయం రెండు పెరుగుతాయన్నారు. 2019 ఎన్నికల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ పేరుకి చేసినా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని ప్రయోజనాలు కల్పించలేదు సరికదా ఆర్టీసీలో ఉన్నప్పుడు దక్కిన అనేక సదుపాయాలనూ కోసేశారు,



బకాయిలనూ చెల్లించలేదన్నా రు. విలీనం జరిగి ఏళ్లు గడుస్తున్నా వారికి ఏ పింఛను ఇస్తారో చెప్పలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆ సమస్యలన్నీ పరిష్కరించాల్సి ఉందన్నారు.

## సాధ్యమైనంత త్వరలో రాష్ట్రం ఆర్థికకష్టాల నుంచి బయటపడాలి: ప్రత్తిపాటి

## ఏకాదశి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామికి ప్రత్తిపాటి పూజలు

అక్షర విజేత కోటప్పకొండ

రాష్ట్రం ఆర్థిక అగాథం నుంచి బయటపడాలని విశిష్ట తొలి ఏకాదశి పూజల సందర్భంగా ఆ విష్ణు మూర్తిని వేడుకున్నట్లు తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రానికి శాపంగా మారిన వైకాపా పాపాల నుంచి విముక్తి లభించాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సంపదలతో నిండాలని ఆ దేవుడిని కోరుకున్నానన్నారు . ఆ చల్లని కృపతో రాష్ట్రం ఆర్థిక కష్టాలు తీరి, అభివృద్ధి పరుగులు తీయాలని. ప్రజలందరికి ఆనందం, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు చెప్పారాయన. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రం అయిన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కొండ దిగువన ఉన్న కాకతీయ సత్రంలో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, కూటమి ప్రభుత్వంపై మెండుగా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష అన్నారు. ధర్మం పాటించే, గౌరవించే పాలనలో తప్పకుండా కోరిన కోరికలు తీరతాయనే నమ్మకంతో



ఉన్నామన్నారు. రాష్ట్ర పునర్ని ర్మాణం, బ్రాండ్ ఏపీ బలోపేతం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టే ప్రతిపని విజయవంతం కావాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాలలో ఉప ఎన్నికలు రావడం ఖాయం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పార్టీ ఏం అన్యాయం చేసింది మాజీ మంత్రి హరీశ్ రావు



అక్షర విజేత ,పటాన్ చేరు :

పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యమని అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సుప్రీం కోర్టును త్వరలో ఆశ్రయించి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై డిస్ క్వాలిఫై ఆర్డర్ తీసుకువచ్చి ఉప ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ పుంజుకుని సత్తా చాటుతామన్నారు. ఇన్నాళ్లూ అభివృద్ధి కోసం పనిచేసి వాస్తవానికి కార్యకర్తలను పట్టించుకోలేదని ఇక నుంచి ఆ పొరపాటు జరగదని హరీష్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని ఆర్ సి పురంలో భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనపుడు కూడా పిడికెడు మందితో ఉద్యమించామని, గతంలో తెలంగాణ రాకుండా టీఆర్ఎస్ ను కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తమవైపు లాక్కొందన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పార్టీ ఏం అన్యాయం చేసిందని, పార్టీ అధికారంలో లేనపుడు కష్టాలు వస్తాయి. తట్టుకోలేక పారిపోవటం బావ్యం కాదని అన్నారు. పటాన్ చెరు కు నిధుల వరద పారించాం,ఏం తక్కువ చేశామన్నారు. గూడెం పోయినా కార్యకర్తలు గుండె ధైర్యం మాత్రం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ మూడుసార్లు అవకాశం ఇచ్చి గూడెం మహిపాల్ రెడ్డి ని గెలిపించినప్పటికీ పార్టీ మారడానికి ఎలా మనసువచ్చిందన్నారు. నియోజక వర్గం లో మళ్లీ గులాబి జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీ మారితే రాళ్లతో కొట్టండి అన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ మారాడు. ఆయనను ఏం చేయాలో ప్రజలే చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ జీవోలు ఒకరకంగా ఉన్నాయి, చేసేది మరోలా ఉందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు చెబుతూ..



రైతులకు కోతలు విదిస్తున్నారని ఎద్దేవా చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం లో కార్యకర్తలు ధైర్యాన్ని కోల్పోవద్దు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే ను, కార్పోరేటర్లను, స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరినీ గెలుపించుకునే బాధ్యత నాదని హామీనిచ్చారు. ఇప్పటి వరకు ప్రజా సంక్షేమం చూశాం, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఆరు గ్యారంటీలు పెట్టిన కాంగ్రెస్ ఏ గ్యారంటీని సరిగా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక బస్సు తప్ప అంతా తుస్సేనన్నారు. కాంగ్రెస్ పాలన అంతా అస్తవ్యస్తంగా ఉందని, మరో ఆరునెలల్లోనే కాంగ్రెస్ పార్టీ ని ప్రజలు తిప్పికొట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాటం చేస్తామని, పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. పార్టీ మారిన ఎమ్మెల్యేలను డిస్క్వాలిఫై చేస్తామన్నారు. మళ్లీ ఉప ఎన్నికలు తథ్యమని, వారం, పదిరోజులలో విస్తృత స్థాయిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు.



## తెలంగాణ ఉద్యమంలో పని చేసిన అర్హులైన కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలి..

### . . . ఉమ్మడి జిల్లాలో వంద ఉద్యోగాలు ఇవ్వాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తెలంగాణ ఉద్యమంలో పని చేసిన అర్హులైన కళాకారులకు సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని జిల్లా నిరుద్యోగ కళాకారుల అద్యక్షులు చిట్టి బాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గౌతం నగర్ ఎన్ జీ ఓ ఎస్ కాలనీ లోని ఆంజనేయులు స్టూడియో లో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కోసం గోసి, గొంగడి వేసుకొని కాలికి గజ్జలు కట్టుకొని ఊరూరా తిరిగి ఉద్యమ స్ఫూర్తిని రగిలించామని అన్నారు. ఉద్యమం కోసం చేస్తున్న ఉద్యోగాలను సైతం. వదిలేసి, భార్య పిల్లలకు దూరంగా ఉంటూ ఎన్నో కష్టాలు పడి "ధూమ్ దాం"లు నిర్వహించామని అన్నారు. తెలంగాణ వచ్చేవరకు నిరంతరాయంగా పనిచేసినామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 550 మందికి ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ డబ్బులకు అమ్ముడు పోయి, వారికి నచ్చిన వారికి అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని, అర్హులకు అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. ప్రస్తుతం మా కుటుంబాలు దీనవస్థలో ఉన్నాయని, ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, పదేళ్లుగా రాష్ట్ర మంత్రులు, జిల్లా మంత్రులకు ఎన్నో సార్లు వినతి పత్రలు అందించామని టి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ఉమ్మడి నాయకులు ఎమ్మెల్యే లు కళాకారుల బాధలను అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో 26 ఉద్యోగాలు ఇచ్చారని, ఇతర జిల్లా లతో సమానంగా ఉమ్మడి జిల్లాలో వంద ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో దేగావత్ గణేష్, మాడ వేడి ఆంజనేయులు, సబావత్ గోపాల్, కర్క (వాడి)రమేష్, మహేందర్, సంజీవ్, డప్పు స్వామి, సద్గురు, దేవరాజ్, శ్రీనివాస్, కిష్టయ్య, రమేష్, సింగరాయపల్లి సాయిలు, శంకర్ గౌడ్, వెంకన్న, కిషన్, శ్యామ్, అశోక్, శ్రీను, రాము, అశోక్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

## వసంత కెమికల్స్ కంపెనీ ప్రమాద ఘటనలో ఒకరు మృతి

### మృతిడి కుటుంబానికి 35 లక్షలు ఎక్స్ గ్రేషియా




అక్షరవిజేత,అచ్యుతాపురం :

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎస్ఈజెడ్ లోని వసంత కెమికల్స్ కంపెనిలో జరిగిన ప్రమాద ఘటనలో ఒకరు మృతి చెందారు.

మృతుడి కుటుంబానికి రూ.35 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు ఎలమంచిలి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి ప్రగడ నాగేశ్వరరావు ప్రమాద స్థలాన్ని పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులను కంపెనీ యాజమాన్యంతో భద్రత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి పదవి ప్రజలు పెట్టిన భిక్షే..

**-రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించాలి**

**-ప్రతిరోజు 3గంటలు రైతు సమస్యలపై దృష్టి సారించాలి.**

**వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి రేపటికల్లా దాదాపు12150 మంది రైతన్నలకు లక్ష రూపాయల రుణమాఫి అన్నదాత అభ్యున్నతికి అందరం కలిసి పని చేద్దాం చిన్నచిన్న తూములు పెట్టి నీళ్లు మేమే తెచ్చామని చెప్పుకుంటే గత 70 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనలో కట్టిన ప్రాజెక్టుల మాటేమిటి వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నదాతల శ్రేయస్సు, అభివృద్దే, ధ్యేయంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని రైతు సమస్యల పరిష్కారం కోసం ప్రతిరోజు మూడు గంటల సమయాన్ని కేటాయించి వారి సమస్యలను పరిష్కరించాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పేర్కొన్నారు బుధవారం వనపర్తి మార్కెట్ యార్డులో నూతనంగా నియమితులైన అధ్యక్ష ఉపాధ్యక్ష డైరెక్టర్ ల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు .రైతు శ్రేయస్సునే పరమావధిగా భావించి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని గురువారం మధ్యాహ్నం నాటికి లక్ష రూపాయల వరకు రుణాలున్న ప్రతి రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి మొదటి వారంలో రూ . లక్ష యాభై రెండో వారం 2 లక్షల వరకు రుణమాఫీ అవుతుందని రైతులెవ్వరు అధైర్య పడకూడదని రుణం తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు రుణమాఫీ అమలు అవుతుందా అన్న కొందరు నాయకులకు రేపు మధ్యాహ్నం లోగా సమాధానం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఆగస్టు 15వ తేదీ లోపే అందరూ రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన పెద్ద పెద్ద కాలువలకు తూముల ఏర్పాటు చేసి మేమే నీళ్లు తీసుకువచ్చామన్న విధంగా ప్రచారం చేసిన గత పాలకులకు 70 ఏళ్ల చరిత్రలో రైతు శ్రేయస్సు కోసం కట్టిన నాగార్జునసాగర్ కోయిల్ సాగర్ శ్రీశైలం ప్రాజెక్టు సరళ సాగర్ జూరాల లాంటి ఎన్నో ప్రాజెక్టులు సమాధానం చెబుతాయని ఆయన అన్నారు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి కట్టిన ఒకే ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిపోయిన సంగతి అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు ప్రజా ప్రతినిధులుగా తాము అనుభవిస్తున్న పదవులన్నీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష అని వారి శ్రేయస్సు కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబిఈ సందర్భంగా మొదట ఆయన మార్కెట్ యార్డ్ నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ గారి ఛాంబర్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి డైరెక్టర్లు అందరిని శాలువాలతో సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారులి

# కాళ్ల లో ఏపీ ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు......

అక్షరవిజేత,భీమవరం:

ఎరుకల కులస్తుల హక్కుల సాధన కోసం కృషి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ కార్యదర్శి కుతాడి నరసింహమూర్తి అన్నారు. మండల కేంద్రమైన కాళ్ల లో ఏపీ ఎరుకుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి బుధవారం నిర్వహించారు. ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ కార్యదర్శి కుతాడి నరసింహ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు పాలపర్తి శ్రీనివాసరావు, పివి గాయత్రి, పాలపర్తి శ్రీనివాస చక్రవర్తి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఏకలవ్య జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామ న్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొర్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎరుకల కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాల సమైక్య వ్యవస్థాపకులు సోడదాసి గంగయ్య మాట్లాడుతూ ఐక్యంగా హక్కుల కోసం పోరాడా లన్నారు.దళిత నాయకులు బందా పండు, పిట్టా కృపా వరం,మద్రి కృపాదానం,ఎరుకల కులస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సమావేశంలో పలువురు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర మహిళా కమిటీ జాయింట్ కార్యదర్శి కుతాడి లావణ్య, జిల్లా జాయింట్ సెక్రెటరీ సాలా శీను బాబు, కాళ్ళ మండల అధ్యక్షులు నలబ శ్రీను, మండల కార్యదర్శి కుతాడి సత్యనారాయణ, మండల జాయింట్ సెక్రెటరీ బండి వెంకటేశ్వర్లు,మండల నాయకులు కుతాడిరాజు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ బాధితకుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

## మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండలంలోని భోజ్య తండా మాలోత్ సాజి అనారోగ్యం బాగా లేక మృతి చెందడం జరిగింది బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్ ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అలాగే శివ్వంపేట మండలంలోని భోజ్య తాండలో సుగుణ అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్ ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ మండల్ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్ ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ మండల జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది అలాగే శివ్వంపేట మండలంలోని భోజ్య తాండలో సుగుణ అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోపాల్ ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ మండల్ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాల్ నాగేష్ పాండు కుమార్ మాలోత్ సురేష్ జగన్ లక్ష్మణ్ శాంతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాగేష్ పాండు కుమార్ మాలోత్ సురేష్ జగన్ లక్ష్మణ్ శాంతి తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మొహరం పండుగ

అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఆయా గ్రామాలలో మొహరం పండుగ ఘనంగా నిర్వహించారు. బిచ్కుంద మండల కేంద్రంలో పెద్ద పీరు గ్రామ పుర వీధుల గుండా తీసుకువచ్చి పాత బస్టాండ్ ఆవరణలో మజన ఆటపాటలతో భక్తులు అలరించారు. గ్రామం నుండి పెద్ద ఎత్తున జనం తరలివచ్చి పీరును దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, పెద్దలు నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు, ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు.







అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:

మరికల్ :నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్తూరు గ్రామ స్టేజి వద్ద నూతనంగా వెలిసిన సీతారాముల దేవాలయం లో తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని గ్రామస్తుల ఆధ్వర్యంలో సీతారాముల వారికి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు తొలి ఏకాదశి పురస్కరించుకొని చిత్తనూరు గ్రామ స్టేజి వద్ద వెలిసిన శ్రీ సీతారాముల దేవాలయంలో చిత్తనూరు గ్రామస్తుల ఆధ్వర్యంలో సుదర్శన హెూమం పూర్ణాహుతి సీతాభిషేకం పలు పూజా కార్యక్రమాలను పూజారు లక్ష్మారెడ్డి శ్రీకాంతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం చిత్తలూరు గ్రామస్తులు, భక్తులు ముక్కులను తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో మాధవరెడ్డి ,భాగ్యమ్మ ,శేఖర్ అనంతరెడ్డి, సత్య రెడ్డి, విజయ్ కుమార్, నాగరాజు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్జీలియంలో విద్యార్థుల పదవీ స్వీకరణ మహెూత్సవం



అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఏలేశ్వరం స్థానిక ఆగ్జీలియం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థుల పదవి స్వీకరణ మహెూత్సవం సలేషియన్ సిస్టర్స్,ఆగ్జీలియం కరస్పాండెంట్ సిస్టర్ ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలేశ్వరం ఎస్సై జి.సతీష్ కుమార్ ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ థామస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యను ఇష్టంగా చదవాలని కష్టంగా చదివితే ప్రతిదీ కష్టంగానే ఉంటుందని అన్నారు. అలాగే తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని అన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల మార్చి ఫస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్జీల్యం స్కూల్ ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# గాజుల బిక్షమయ్య మృతి చాలా బాధాకరం



అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని గణేష్ నగర్ కాలనీకి చెందిన గాజుల భీమయ్య మరణించిన విషయం తెలుసుకొని దేవరకొండ పట్టణంలోని వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

వారితో పాటు పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
గురువారం జూలై 18,2024

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## తొలి ఏకాదశి నాడు కొమురవెల్లి కొత్త పోలీస్ స్టేషన్ కొత్త ఎస్ఐ రాజు గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం







అక్షర విజేత, కొమురవెల్లి:
సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలో బుధవారం తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్లో ప్రారంభించారు. కొమరోలు మండలం ఏర్పాటు తర్వాత కొత్తగా నిర్మించిన ఈ పోలీస్ స్టేషన్లో ఏకాదశి రోజున ఎస్సై రాజు గౌడ్ ప్రత్యేక పూజలు జరిగి అనంతరం తన సీట్లు ఆసీనులైనారు కాగా 2016 సంవత్సరం నుంచి ఇక్కడ పోలీస్ స్టేషన్ను ఆలయ అతిథి గృహంలో కొనసాగిస్తూ వచ్చారు ప్రభుత్వం కోటి రూపాయలతో కొత్తగా స్టేషన్లు నిర్మించింది కావున తొలి ఏకాదశి మంచి రోజు కావడంతో కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ను ప్రారంభించి మొక్కలు నాటి స్వీట్స్ పంచారు. అందులో ఉన్న సామాగ్రిని, కంప్యూటర్ సర్వర్లను, మిగతా ఇతర సామాగ్రిని ఈ రెండు రోజులలో అతిథి గృహం నుండి కొత్త గా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్కు మారుస్తామని ఎస్ఐ తెలియజేశారు.

## మొహరం పండుగలో హిందువులదే కీలక పాత్ర.




అక్షర విజేత: జడ్చర్ల:
మిడ్జిల్ మండలం వాడియాల గ్రామంలో పీర్ల పండుగ సంబరాల గ్రామ ప్రజలు బంధువులు ఘనంగా నిర్వహించినారు. ఈ ఉత్సవాలకు పక్క గ్రామాలైన బోయినపల్లి మిడ్జిల్ గ్రామాల నుంచి పీర్లు వచ్చి వాడియాల గ్రామంలో కలుస్తున్నాయి. జాతీయ రహదారి 167 పై ఊరేగింపుగా కనులు విందుగా వెళుతున్నాయి. జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులుఆసక్తితో తిలకించినారు. అన్ని మతాలకు నిలయం అయిన భారతదేశ సంప్రదాయంలో హిందువులు పీర్ల పండుగలో అధిక మొత్తంలో పాల్గొని తమ ఆనందాన్ని కోలాటాలతో వ్యక్తం చేసినారు. భారీ బందో బస్తుతో పోలీసు సిబ్బంది శాంతి భద్రతలను కాపాడినారు. కార్యక్రమంలో అన్ని రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేసినారు.

## వైభవంగా తొలి ఏకాదశి పూజలు.దేవాలయాల్లో ప్రత్యేక పూజలు



అక్షరవిజేత,రఘునాథపల్లి :
రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో బుధవారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా తెల్లవారుజామున వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు ప్రధాన అర్చకులు పిండి పోలు శ్రీనివాస్ శర్మ నేపథ్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నైవేద్యంగా సమర్పించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్.. పద్మశాలి సంఘం జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి రాజేశ్వరి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా రాజన్న ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

## స్వామివారి సేవలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేఆది శ్రీనివాస్

అక్షర విజేత వేములవాడ
ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా జరిపారు. స్వామివారి కల్యాణ మండపంలో 24 గంటల పాటు అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా జరిపారు. స్వామివారి కల్యాణ మండపంలో 24 గంటల పాటు అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి సంధర్భంగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని తరించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఆలయ అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# “కీలక” సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలను





అక్షర విజేత ఖమ్మం :-
ఖమ్మం రూరల్ పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చేసే వరకు పోరు ఆపేది లేదు

### -ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే కామారెడ్డి నుంచి కరీంనగర్ వరకు కులగణన సాధన యాత్ర
### - జూలై 18న హన్మకొండలో కులగణన సాధన యాత్ర సభ
### -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం అయినా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతంకు బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీనిచ్చిందని, ఇచ్చిన హామీని ఎన్నికల్లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను ప్రభుత్వానికి గుర్తు చేయడానికి, ప్రభుత్వం పైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి, బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సమగ్ర కులగణన సాధన యాత్రను నిర్వహిస్తున్నామని, ఈ యాత్ర ఈనెల 14న కామారెడ్డి నుంచి ప్రారంభమై కరీంనగర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల పాటు ఉంటుందన్నారు. ఈనెల 18న హన్మకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కులగణన సాధన యాత్ర సభ ఉంటుందని, ఈ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ కులస్తులందరూ, కులాల కతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కులగణన సాధన యాత్ర సభలో అత్యధికంగా పాల్గొని, బీసీల ఐక్యతను చాటాలని వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.




# వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి



అక్షర విజేత అలంపూర్

జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామంలో వ్యవసాయ బావిలో పడి ఉప్పరి హనుమంతు వయసు( 70) మృతి చెందినట్లు ఇటిక్యాల ఎసై వెంకటేష్ తెలిపారు. మృతుడు కాళీ సీసాలు ఏరుకొని కళ్ళు తాగి జీవిస్తూ ఉండేవాడని మతిస్థిమితం సరిగా లేనందున ఈ నెల ఆదివారం ఇంటి నుండి బయటికి వెళ్లి బుధవారం వరకు రాలేదని కుటుంబం సభ్యులు తెలిపారని ఇంటికి రానందున చుట్టుపక్కల ఊర్లలో తిరిగిన బంధువులకు తెలిపిన ఆచూకీ తెలియక పోవడంతో బుధవారం కుమారుడు ఉప్పరి పరుశరాముడు ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బుధవారం కొండేరు గ్రామ శివారులోని కొట్టం కాలేజీ దగ్గర్లో నాయకి తిమ్మన్న వ్యవసాయ బావిలో శవం ఉండడంతో కొండేర్ గ్రామస్తుల ద్వారా తెలుసుకొని ఫిర్యాది కుటుంబీకులు అక్కడికి వెళ్లి చూసుకోగా తన తండ్రిని గుర్తుపట్టి తన తండ్రి మరణం పై ఎలాంటి అనుమానం లేదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని మృతుడు ఉప్పరి హనుమంతు కు ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# మాటిచ్చాము నెరవేరుస్తున్నాము



అక్షర విజేత పిట్లం.

పిట్లం మండల కేంద్రంలోని 18-07-24 గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 2 లక్షల రైతుల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా 18 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పిట్లం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వస్తున్నారు. తర్వాత అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తర్వాత బైక్ ర్యాలీ తో రైతు వేదిక చేరుకుని అక్కడ నిర్వహించి కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయవలసిందిగా కోరుతూ పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు కోరారు.

# నూతన పూర్ణిమ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ...



లిఅక్షరవిజేత,భీమవరం:

భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులో నూతన పూర్ణిమ సూపర్ మార్కెట్ ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. అన్ని రకాల నిత్యావసర వస్తువులు, బ్రాండెడ్ ఐటెమ్స్ ఒకే చోట లభించే విధంగా సూపర్ మార్కెట్ ను అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి స్టోర్స్ మరెన్నో రావాలని, వినియోదారులకు కావలసిన అన్ని అందుబాటులో ఉంచాలని అన్నారు. పూర్ణిమ సూపర్ మార్కెట్ మేనేజర్ జి శ్రీరామ్ మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాల నిత్యావసర వస్తువులు, పేపర్ ప్లేట్స్, డిస్పోజబుల్ ఐటమ్స్, గిఫ్ట్ ఆర్టికల్స్ హెూల్ సెల్ లకే లభిస్తాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, భీమాల శ్రీరామూర్తి, డిఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు, డి జానీ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగొలు గ్రామం సందర్శించిన డిఎంఎచ్ఓ

## 16 కిలోమీటర్లు దట్టమైన అటవీ ప్రాంతంలో గుట్టలు, వాగులను దటుకుంటూ కాలినడకన నడుచుకుంటూ గ్రామస్తులకు వైద్యన్ని అందించిన ములుగు జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీసర్ అల్లం అప్పయ్య.



అక్షర విజేత వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగొలు గ్రామంను డిఎంఎచ్ఓ అల్లం అప్పయ్య సందర్శించాడు.వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామం నుండి 16 కిలోమీటర్లు దట్టమైన అటవీలో గుట్టలను, వాగులను కాలి నడక నడుచుకుంటూ పెనుగొలు గ్రామస్తులకు వైద్యన్ని అందించారు. వర్షాకాలంలో సంభవించే కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా మంగళవారం డిఎంఎన్ హెచ్,వాజేడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్,హెల్త్ అసిస్టెంట్ చిన్న,ఎక్సరే టెక్నీషియన్ ముగ్గురు సహాయకులు కలిసి పెనుగోలు గ్రామం వెళ్ళేటప్పుడు వర్షం వస్తున్నప్పటికి వస్తున్నప్పటికీ కంచర వాగు వస్తున్నాకూడా వాగు దాటి అతి కష్టం మీద చేరుకోవడం జరిగింది.బుధవారం రోజున ఉదయం 11 గృహాలను సందర్శించి వారికి వర్షాకాలంలో సంభవించే కీటక జనిత,నేటిచనిత వ్యాధుల గురించి వాటిని ఏ విధంగా నివారించాలని జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.తదుపరి 11 కుటుంబాలలో గల వ్యక్తులందరికీ మలేరియా పరీక్షలు చేయగా ఇద్దరికీ ఊకే మల్లయ్య,బొగ్గుల లింగయ్య అనే వ్యక్తులకు పాజిటివ్ రాగా వారికి ట్రీట్మెంట్ ప్రోటోకాల్ ప్రకారం హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేష్ మలేరియా మాత్రలు మొదటి డోసు మింగించి, మిగతా డోస్ రేపు ఎల్లుండి మింగమని చెప్పడం జరిగింది. లార్వా పెరుగుదలను కూడా వారికి చూపించి నీరు నిల్వ ఉంచకుండా ఒకవేళ ఉంటే మూడు రోజుల కంటే ఎక్కువ రోజులు నిలువ ఉంచాలి అనుకుంటే డ్రమ్ములపైన మూతలు పెట్టాల్సిందిగా సూచించడం జరిగింది.ఆ తర్వాత దోమతెరలు దాదాపు 30 ఇచ్చి వాటిని వాడుకునే విధానం, ప్రాధాన్యత గురించి చెప్పడం జరిగింది.అలాగే డిఎంహెచ్ఓ తన సొంత ఖర్చులతో 11 కుటుంబాలకు నిత్యావసర సరుకులు కేజీ మంచి నూనె,కేజీ కందిపప్పు, కేజీ పెసరపప్పు, రెండు స్నానపు సబ్బులు,రెండు బట్టల సబ్బులు,కొబ్బరి నూనె, ఉప్పు,చింతపండు,పసుపు, మొదలగునవి అందజేయడం జరిగింది.తిరుగు ప్రయాణంలో చిలకముక్కు దారి ద్వారా రావడంతో ఆ మార్గంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటడంలో చాలా ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది.పెనుగొలు గ్రామానికి వెళ్లిన వారిలో డిఎం హెచ్ ఓ వెంట వాజేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మహేందర్,చిన్న వెంకటేష్, లకం రమేష్, సహాయకులు ఆదినారాయణ,ధర్మయ్య, ముద్దయ్య లు పాల్గొన్నారు.

# రూ 40 లక్షలతో ఇంటర్నల్ రోడ్లు, ప్లేవర్ బ్లాక్స్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు పురపాలక సంఘ రూపురేఖలు మారుస్తాం...



అక్షరవిజేత,భీమవరం:

భీమవరం పురపాలక సంఘం రూపురేఖలు మారబోతున్నా యని, సుందరీకరణ, ఆధునీకరణకు ముహూర్తాలు కుదిరాయని, అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మున్సిపల్ కార్యాలయంలో రూ 40 లక్షలతో చేపడుతున్న ఇంటర్నల్ రోడ్లు, ప్లేవర్ బ్లాక్స్ పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలో చాలా రోడ్లు దెబ్బతిన్నాయని, త్వరితగతిన వాటిని అభివృద్ధి చేస్తామని, మున్సిపల్ కార్యాలయంలో పాతబడిన బిల్డింగ్ లను పడగొట్టి ప్రత్యామ్నాయ బిల్డింగ్ లను ఆధునీకరణ చేసేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందని, భీమవరాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యమని అన్నారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఇటీవల ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జరిగిన సమీక్ష వివరాలను మున్సిపల్ కమిషనర్ ఏం శ్యామల విడియో డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం శ్యామల, ఇంజనీర్ త్రినాథ్ రావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, బీమాల శ్రీరామ్మూర్తి, విజ్జురోతి రాఘవులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు



అక్షర విజేత, కంగ్టి

మొహరం వేడుకలు కంగ్టి పట్టణం బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు కంగ్టి చౌరస్తా వద్ద ప్రజలు పెద్ద ఎత్తున పేర్లను దర్శించుకుని కొడుకులు దస్తులు కట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు యువకులు మహిళలు పీర్లను కంగ్టి పట్టణ పూర్వీధిలో ర్యాలీ నిర్వహించారు అధిక సంఖ్యలో హాజరు కావడంతో చౌరస్తా ఏరియా సందడిగా మారింది చౌరస్తా వద్ద మధ్యలో ఆడుతూ మరియు పులి వేషముతో మజ్నుా ఆడుతూ ఘనంగా నిర్వహించుకున్న మొహరం ఇందులో భాగంగా షికే హాజీ ,బాబా, అమీన్,చోటు, మొయిన్, యూన్స్, జావేద్,నగేష్, పండరి,బస్వ,గోపాల్, సైలని, ఫరీద్

# యువజన అధ్యక్ష పదవికి బరిలో మెరుగు ప్రభాస్



అక్షర విజేత కొండపాక

కొండపాక మండల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బరిలో కొండపాక మండల నుండి ఆయన ఆన్లైన్ ద్వారా నామినేషన్ దరఖాస్తు చేశారు ప్రస్తుతం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు పార్టీకి మరింత సేవలందించేందుకు కొండపాక యువజన కాంగ్రెస్ అధ్యక్షు పదవికి పోటీలో నిలిచినట్టు తెలపడం జరిగింది పార్టీకి బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తెలుపడం జరిగింది

# మొహరం సందర్భంగా పిర్లు ఊరేగింపులో హాజరైన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.

శివ్వంపేట మండలం లోని బిజిల్ పూర్ గ్రామంలో పీర్లు ఊరేగింపు లో హాజరైన ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ మండల్ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పోచయ్య గ్రామ శాఖ అధ్యక్షులు అంజయ్య యాదవ్ శివ్వంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకుడు బసంపల్లి రామా గౌడ్ పైన యాదగిరి ఫాజిల్ హరీష్ సాబీర్ షాదర్ టి మధు అజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాటిచ్చాము నెరవేరుస్తున్నాము



అక్షర విజేత పిట్లం.
పిట్లం మండల కేంద్రంలోని 18-07-24 గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 2 లక్షల రైతుల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా 18 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పిట్లం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వస్తున్నారు. తర్వాత అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తర్వాత బైక్ ర్యాలీ తో రైతు వేదిక చేరుకుని అక్కడ నిర్వహించి కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయవలసిందిగా కోరుతూ పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు కోరారు.

## కాగజ్ నగర్ భక్తి శ్రద్ధతో మొహరం వేడుకలు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం భారేగూడ గ్రామంలో మెహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కులమతాల కతీతంగా గ్రామస్తులంతా ఒక్కటై పండుగను సంబరంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ళ మధ్య పాటలతో పీరీలను వీధుల గుండా ఊరేగించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి పీరీలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా షర్బత్, మలిదానాలు నైవేద్యంగా సమర్పించి మొక్కుకున్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు...

## ముదిరాజ్ సంఘం ధన్వాడ వారి ఆధ్వర్యంలో...



అక్షర విజేత /మరికల్/ధన్వాడ :
ధన్వాడ,: పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పండగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు నరసింహులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సాయన్న అని ఆయన సేవలను కొనియాడారు.పేద ప్రజలకు సహాయం చేయడంలో ఆయన ముందుండేవారిని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, పండగ సాయన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అదుపుతప్పి డీసీఎం వ్యాన్ బోల్తా

**-అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం**

**-ప్రమాదకరంగా ఉన్న దుద్దెడ మూలమలుపు**



అక్షర విజేత కొండపాక
దుద్దెడ మూలమలుపు వద్ద రాజీవ్ రహదారిపై అదుపుతప్పి డీసీఎం వ్యాన్ బుధవారం బోల్తా పడింది. సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల నుంచి తాండూరుకు బియ్యం లోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ అదుపుతప్పడంతో బోల్తా పడింది. దాంతో డ్రైవర్, క్లీనర్లకు గాయాలయ్యాయి. వీరిని సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. కాగా అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యంగా భావిస్తున్నారు. ఈ విషయంలో పోలీసులను వివరణ కోరగా పూర్తి ఆధారాల లభించలేదని విచారణ చేస్తున్నట్టు పేర్కొన్నారు. మూల మలుపుల వద్ద హెచ్చరికల బోర్డులు లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు గతంలో కూడా ఈ మూలమలుపు వద్ద పలుమార్లు వాహనాలు అదుపుతప్పి పడిపోవడం జరిగింది అయినను హెచ్చరిక బోర్డులు పెట్టడం లేదు దీనిని అధికారులు పట్టించుకోవాలని కోరడం జరిగింది హెచ్చరికల బోర్డు పెట్టించాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది

# చైర్మన్ సన్మానించిన పెబ్బేరు మండల వడ్డెర సంఘం నాయకులు



అక్షర విజేత పెబ్బేర్
తెలంగాణ ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ గా జరుపటి జైపాల్ ని నియమించినందుకు వనపర్తి జిల్లా వడ్డెర సంఘం నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికీ కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం డి.ఎస్.ఎస్ భవన్ మాసబ్ ట్యాంక్ దగ్గర హైదరాబాదులో జయపాల్ ప్రమాణస్వీకారం సందర్భంగావడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్ ఆధ్వర్యంలో జైపాల్ కి సన్మానం చేశారు.ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి జరుపటి ఈశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన వడ్డెర్ల తలరాతలు మారలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం వడ్డెరలను పట్టించుకోకపోగా, అభివృద్ధికి ఆమడ దూరం పెట్టింది. రేవంత్ సర్కార్ ఏర్పడిన తర్వాత వడ్డెరలను గుర్తించి వడ్డె ఓబన్న జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడంతో పాటు ఎం.బీ.సీ చైర్మన్ వడ్డెర్లకి ఇవ్వడం చాలా సంతోషమని ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పీట్ల కథలు,జిల్లా అధ్యక్షులు దాసర్ల భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె రమేష్, జిల్లా నాయకులు వడ్డె బలరాం,మల్లేష్, శివ,యాదయ్య, రాజు,తదితరులు పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధికి వ్యాపార సముదాయాలు అలంకారప్రాయం.

**-పట్టణ స్వర్ణకారులకు ఇబ్బంది రాకుండా చూసుకోవాలి.**
**-చందనా బ్రదర్స్ వ్యాపార సముదాయ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
అభివృద్ధి చెందుతున్న పట్టణాలకు వ్యాపార సముదాయాలు అలంకారప్రాయంగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన చందనా బ్రదర్స్ వారి జ్యువెలరీ, వస్త్ర మందిరాన్ని ఆయన ప్రారంభించారులిబిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం మొదటినుంచి బంగారు వ్యాపారానికి ఎంతో ప్రాముఖ్యత గాంచిందని ఇలాంటి పట్టణంలో ఏళ్ల తరబడి వ్యాపారం చేసే స్వర్ణకారులకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో వ్యాపారాన్ని కొనసాగించాలని చందనా బ్రదర్స్ యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు.వ్యాపార సముదాయంలోను స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే వారికి సూచించారు కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మత సమరస్యానికి ప్రతీక మొహరం పండగ

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
హిందూ ముస్లిం కలిసి నిర్వహించుకునే మొహరం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు బుధవారం మొహర్రం పండుగను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య పీర్లగుట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు చేశారు గుట్టపై ఉన్న పీర్లకు ఆయన దట్టి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
ముస్లిం లు పరమపవిత్రంగా భావించే మొహర్రం బుధవారం జిల్లా వ్యాప్తంగా భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. అల్లా స్మరణ చేస్తూ పీర్లను మసీదుల నుంచి వీధుల గుండా భక్తుల దర్శనార్థం ఊరేగించారు. పీర్ల కు భక్తులు అడుగడుగునా పూలమాలలు వేసి కుడుకల పేర్లను సమర్పించుకొని భక్తిని చాటుకున్నారు. అనంతరం పీర్ల ఊరేగింపు మసీదుల వద్దకు తీసుకువెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లాలో మొహర్రం పండుగను బుధవారం భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ముస్లిం లు పాల్గొని ప్రార్థనలు చేశారు. పీర్ల కు ఊరేగింపు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాముల బస్తీ బోయి గల్లీ ఉప్పర్ టెక్ డి లో అల్లా స్మరణ చేస్తూ వీధులగుండా పీర్ల ను ఊరేగింపు గా తీసుకెళ్లారు. వీళ్లకు భక్తులు పూలమాలలు వేసి కుడుకల పేర్లు వేసి బెల్లం చక్కెరలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కర్బలా మైదానంలో అమరులైన మహమ్మద్ ప్రవక్త మనవడు హుస్సేన్ బృందం త్యాగాలను స్మరించుకొంటూ మొహర్రం నిర్వహించుకున్నారు. చుట్టుపక్కల వివిధ గ్రామాల్లో పూజలందుకున్న పీర్లను ఊరేగింపు నిర్వహించి సాయంత్రం చెరువులో నిమజ్జనం చేయడంతో మొహర్రం పండుగ ముగుస్తుంది. మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం పండుగ హిందూ ముస్లిం లు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

# పరవళ్లు తొక్కుతున్న బొగత. జలపాతం



అక్షర విజేత వాజేడు
ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అడవి ప్రాంతంలో ఉన్న బొగత జలపాతానికి భారీగా తరలివస్తున్న పర్యాటకులు
రెండు రోజులుగా ఎగువ ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలో కురిసిన వర్షానికి జలకళ సంతరించుకున్న బొగత.
50 అడుగుల ఎత్తు నుంచి పాలనురగలా దిగువకు ప్రవహిస్తు పర్యాటకులను కనువిందు చేస్తున్నా నీటిధార.
దట్టమైన అడవి మార్గం గుండా ప్రవహిస్తూ వస్తున్న జల సవ్వడి తో జలపాతం అందాలను చూసి మురిసిపోతున్నా పర్యటకులు.






## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైలమహాక్షేత్రం లోక కల్యాణం కోసం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాకి గణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గందోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

## వెల్మల్ గ్రామంలో చోరి

**. . . ఆనవాళ్ళు కనబడకుండా ఇళ్ళంతా కారం చల్లిన దొంగలు**



అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో దొంగలు ఓ ఇంట్లో చొరబడి నగదు, బంగారం చోరికి పాల్పడి వారి ఆనవాళ్ళు కనబడకుండా ఇళ్లంతా కారం పోడి చల్లారు. వెల్మల్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి బొడ్డు చంద్రశేఖర్ ఇంట్లో గుర్తు తెలియని దొంగలు చొరబడి లక్షా 80 వేల రూపాయలు నగదు, విలువైన బంగారు ఆభరణాలు, 75,000 రూపాయల నగదు దొంగతనంకు పాల్పడ్డారు. పక్కనే గల రెండిళ్లతో పాటు మరో వీధి లో బార్లపాటి ప్రవీణ్ ఇంట్లో కూడా దొంగతనంకు పాల్పడి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనంకు పాల్పడినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు నందిపెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కూనె జితేందర్



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం లోని సిద్ధపల్లి గ్రామానికి చెందిన కునే జితేందర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. కూనేజితేందర్ సురక్ష పాలి క్లినిక్ నడుపుతూ, లాయర్ చైతన్య యూత్ ఏర్పాటు చేసి అటు వైద్య సేవలు అందిస్తూ, యువజన సంఘాల తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు లు చేపట్టడుతున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శిగా నియామకం కావడంతో కూనేజితేందర్ ను భీంగల్ మండల్ కాంగ్రెస్ నాయకులు దైడి.సురేష్, లింబాద్రి, వెంకటేశ్, అరుణ్, భూషణ్, మీ సేవ చరణ్ ఘనంగా సన్మానించారు. జితేంధర్ గ్రామస్తులకు కాకుండా, మండలంలోనూ మరిన్ని సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని భీంగల్ మండల, గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు కోరుతూ అభినందించారు.




# యువతకు ఆదర్శం "ప్రణయ్" బాయ్

**. . . పుట్టినరోజున అనాధ ఆశ్రమ పిల్లలకు,వృద్దులకు అన్నదానం,**

**. . . రక్తదానంలో పాల్గొన్న స్నేహితులు, అనుచరులు యువతకు ఆదర్శం.**



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం లోని బడా భీంగల్ గ్రామానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర టెంట్ హౌస్, వినాయక డీజే నిర్వాహకులు ప్రణయ్ (బాయ్) పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆర్మూర్, బాల్కొండ లో గల మహతి ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమాన్నినిర్వహించారు. అలాగే ఆర్మూర్, నిజామాబాద్ బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద గల వృద్ధులకు, అనాధలకు , ఆహార పొట్లాలను, తాగునీటి బాటిళ్ళను తన పుట్టినరోజు సందర్భంగా ప్రణయ్ అందజేశారు. నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు ప్రణయ్, తనతో పాటు తన మిత్రులు కృష్ణ, రోహిత్, అనిల్ లు బ్లడ్ బ్యాంకులో రక్తదానం అందజేశారు. ఎవరికైనా ప్రాణాపాయ స్థితిలో రక్తం అవసరం ఉంటే ప్రణయ్ త్వరిత గతిన విషయం తెలుసుకుని రక్తదాన కార్యక్రమాన్నినిర్వహించామన్నారు. నేటి యువకులు తమ పుట్టినరోజు సందర్భంగా కేకులు కట్ చేయడం, బాణాసంచాలు, టపాసులు కాల్చడం, విందులు వినోదాలు లాంటివి వృధా ఖర్చులు మాని పేదలకు, వృద్ధులకు వికలాంగులకు, అనాధలకు అన్నదానం, చలికాలం, వాన కాలంలో దుప్పట్లు అందించడం లాంటి సేవా కార్యక్రమాలు నేటి యువత చేపట్టి అనాధలకు, వికలాంగులకు, వృద్ధులకు సేవ చేయాలని ప్రణయ్ పిలుపునిచ్చారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి

**. . . ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు**



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లాతో పాటు నగర ప్రజలు ముక్కోటి ఏకాదశిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. నగరంలోని జెండా గల్లీలో గల జెండా బాలాజీ, నాందేవ్ వాడలోని విఠలేశ్వరాలయం, పలువైష్ణవ ఆలయాల్లో, ఆర్మూర్ రోడ్డులోని శ్రీ క%-%ష్ణుడి ఆలయాలలో తొలి ఏకాదశి పురస్కరించుకొని స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. స్వామివారికి అభిషేకం ,అర్చన ,విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని శివాజీ నగర్ వద్ద గల శ్రీకృష్ణ గీత మందిరంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకం, అర్చన, విశేష పూజ నిర్వహించారు. శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం భజన మహా హారతి కృష్ణ భగవానుని పవళింపు సేవ నిర్వహించారు. నగరంలోని దత్త మందిరంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆల అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం హారతి అర్చన విశేష పూజలు నిర్వహించారు. నగరంలోని కోట గల్లీలో గల మార్కండే ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష పూజలు నిర్వహించారు. శబరిమాత భజన మండలి హరిహరుల సంకీర్తన భజన నిర్వహించారు. నగరంలోని నాందేవాడ లోని విఠలేశ్వర మందిరంలో బ్రహ్మపురి లోని విఠలేశ్వర మందిరంలో తొలి ఏకాదశి సందర్భంగా హారతి, అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళపల్లిలో ఘనంగా బీరన్న బోనాల ఉత్సవం


**-డప్పు, చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపుగా బయలుదేరిన కురుమ సంఘం కులస్తులు**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:



జయశంకర్ భూపాలపల్లి మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో గొల్ల, కురుమల ఆరాధ్య దైవమైనటువంటి బీరన్న బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తొలి ఏకాదశి సందర్భంగా ఆషాడ మాసంలో ప్రజలకు ఎలాంటి రోగాలు రాకుండా, సమృద్ధిగా వర్షాలు పడాలని, మంచిగా పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఈ బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కురుమ సంఘం నాయకులు రాస బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా మహిళలు బీరన్న బోనమెత్తి..డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా బీరన్న గుడికి చేరుకుని.. బీరన్నకు నైవేద్యాన్ని సమర్పించి..యాటపోతులను బలిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు రాస ఐలయ్య, రాస రవి, రాస శ్రీనివాస్, కూకట్ల శ్రీనివాస్, మహిళలు రాస సౌందర్య, రాస సుజాత, రాస ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో జూలై 21 న అమ్మవారికి శాకంభరీ ఉత్సవం



అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల దేవస్థానం లోక కళ్యాణం కోసం ఆషాడ పౌర్ణమిని పురస్కరించుకొని జూలై 21వ తేదీన శ్రీ భ్రమరాంభదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం నిర్వహించబడుతుంది. ఈ ఉత్సవంలో శ్రీఅమ్మవారి మూలమూర్తిని వివిధ రకాల కూరగాయలతోనూ, ఆకుకూరలతోనూ మరియు పలు రకాల ఫలాలతో విశేషంగా అలంకరించడం జరుగుతుంది. అదేవిధంగా అమ్మవారికి ఉత్సవ సంబంధి విశేషపూజలు నిర్వహించటం జరుగుతుంది.

## ఆదివాసి నాయక్ పోడ్ ల సమస్యలపై పలు తీర్మాణాలు ఆమోదం

అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అద్యక్షులు గాండ్ల రాంచందర్ ఆధ్వర్యంలో పెర్కిట్ భీమన్న ముందిరం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, అన్నీ మండలాల కార్య వర్గ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని సమస్యల పట్ల సమగ్రంగా చర్చించి పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి భవన్ హైదరాబాద్ నాయక్ పోడ్ లు కాలాజాతర కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా నుండి నాయక్ పోడ్ లు తప్పెట్ల గూళ్ళు నృత్యాన్ని ప్రదర్శించాలని, అలాగే ఆగస్టు 15న నిజామాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే స్వాంతంత్ర దినోత్సవ సంబరాలు కార్మక్రమంలో నాయక్ పోడ్ తప్పెట గూళ్ళు నృత్యం ప్రదర్శించుటకు జిల్లా కలెక్టర్ అనుమతి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాసాయన్న, జిల్లా అధికార ప్రతినిధి పుట్ట దుర్గ మల్లేష్, కార్యనిర్వహక అధ్యక్షులు తోలం గంగాధర్, కోశాధికారి పవన్ కుమార్, కార్యదర్శులు తుమ్మరవి, మాడ అశోక్, కావాలకాడి పోశెట్టి, ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి రవి, కొంద్రు నవీన్ కుమార్, ఐలాపూర్ రవి, గంట గంగాధీశ తదితరులు పాల్గోన్నారు.

## ఖమ్మంలో ఘనంగా మొ హర్రం పండుగు-





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం లో కులమతా లకి అతీతంగా మొ హర్రం పండుగను మొహారం కమిటీ వారు ఘనంగా నిర్వహించారు . అన్ని వీధుల్లో పిరీలని ఊరేగింపుగా చేసి భక్తులు పూజలని అందజేశారు ఈ మొహారం లో లాల్ సాహెబ్ పిరికి భక్తులు అందరూ పూజలు నిర్వచించారు . ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మొహారం కమిటీ అధ్యక్షుడు షేక్ గాలిబ్ పాషా ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమంలో మొహారం కమిటీ సభ్యులు షేక్ రంజాన్ , షేక్ హుస్సేన్ , షేక్ జానీ , షేక్ లాల్ సైదులు , షేక్ మదర్ , షేక్ బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు .

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి




అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పండుగను నిర్వహించారు. బిచ్కుంద మండల కేంద్రంలోని విట్టలేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల విఠలేశ్వరుని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం మొత్తం విఠలేశ్వరుని నామస్మరణతో మారు మోగింది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంలో సందడి వాతావరణం మేల్కొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు నాయకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాటిచ్చాము నెరవేరుస్తున్నాము

అక్షర విజేత పిట్లం.



పిట్లం మండల కేంద్రంలోని 18-07-24 గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 2 లక్షల రైతుల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా 18 తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పిట్లం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వస్తున్నారు. తర్వాత అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తర్వాత బైక్ ర్యాలీ తో రైతు వేదిక చేరుకుని అక్కడ నిర్వహించి కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొనీ విజయవంతం చేయవలసిందిగా కోరుతూ పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగ హనుమాన్లు కోరారు.

# నూతన పూర్ణిమ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ...



లిఅక్షరవిజేత,భీమవరం:
భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులో నూతన పూర్ణిమ సూపర్ మార్కెట్ ను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. అన్ని రకాల నిత్యావసర వస్తువులు, బ్రాండెడ్ ఐటెమ్స్ ఒకే చోట లభించే విధంగా సూపర్ మార్కెట్ ను అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి స్టోర్స్ మరెన్నో రావాలని, వినియోదారులకు కావలసిన అన్ని అందుబాటులో ఉంచాలని అన్నారు. పూర్ణిమ సూపర్ మార్కెట్ మేనేజర్ జి శ్రీరామ్ మాట్లాడుతూ మా వద్ద అన్ని రకాల నిత్యావసర వస్తువులు, పేపర్ ప్లేట్స్, డిస్పోజబుల్ ఐటమ్స్, గిఫ్ట్ ఆర్టికల్స్ హెూల్ సెల్ లకే లభిస్తాయని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, భీమాల శ్రీరామూర్తి, డిఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు, డి జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ డిఎస్ కళాశాలలో రూ 40 లక్షలతో నిర్మించిన అదనపు తరగతుల గదులను ప్రారంభించిన మండలి చైర్మన్ మోషేను రాజు, ఎమ్మెల్యేలు అంజిబాబు, రఘురామ....





అక్షరవిజేత,భీమవరం:
ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులున్నారని, విద్యార్థుల భవిష్యత్ అధ్యాపకులపైనే ఆధారపడి ఉందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ 40 లక్షలతో నిర్మించిన అదనపు తరగతుల గదులను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజులతో కలిసి ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. భీమవరం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కళాశాలు, పాఠశాలలో అవసరం మేరకు అదనపు తరగతులను ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి విద్యార్థి చదువుకోవాలని అన్నారు. ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ తానూ ఎంపీ (2022-23)గా ఉన్న సమయంలో ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎంపీ గ్రాండ్ కింద రూ 40 లక్షలు అదనపు తరగతులకు విడుదల చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబు, రఘురామకృష్ణంరాజు లను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రసూనా, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఏ ఇంజనీర్ త్రినాధ్ రావు, జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, ఇందుకూరి రామలింగరాజు, భీమాల శ్రీరామూర్తి, చెరుకువాడ రంగసాయి, అధ్యాపకులు పి అమూల్యారావు. ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ 40 లక్షలతో ఇంటర్నల్ రోడ్లు, ప్లేవర్ బ్లాక్స్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు పురపాలక సంఘ రూపురేఖలు మారుస్తాం...



అక్షరవిజేత,భీమవరం:
భీమవరం పురపాలక సంఘం రూపురేఖలు మారబోతున్నా యని, సుందరీకరణ, ఆధునీకరణకు ముహూర్తాలు కుదిరాయని, అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మున్సిపల్ కార్యాలయంలో రూ 40 లక్షలతో చేపడుతున్న ఇంటర్నల్ రోడ్లు, ప్లేవర్ బ్లాక్స్ పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ పరిధిలో చాలా రోడ్లు దెబ్బతిన్నాయని, త్వరితగతిన వాటిని అభివృద్ధి చేస్తామని, మున్సిపల్ కార్యాలయంలో పాతబడిన బిల్డింగ్ లను పడగొట్టి ప్రత్యామ్నాయ బిల్డింగ్ లను ఆధునీకరణ చేసేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందని, భీమవరాన్ని సుందరీకరణ చేయడమే లక్ష్యమని అన్నారు. అందరి ఆలోచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేస్తున్నామని అన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఇటీవల ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు జరిగిన సమీక్ష వివరాలను మున్సిపల్ కమిషనర్ ఏం శ్యామల విడియో డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం శ్యామల, ఇంజనీర్ త్రినాధ్ రావు, జనసేన పట్టణ అధ్యక్షుడు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, పొత్తూరి బాపిరాజు, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, బీమాల శ్రీరామ్మూర్తి, విజ్జురోతి రాఘవులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# పిట్లంలో ఘనంగా మొ హర్రం పండుగ-



అక్షర విజేత పిట్లం
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మొహరం పండగ అంగరంగ వైభవంగా కుల మతాలకు కతీతంగా ఆటపాటలతో మహిళలు ఉత్సాహంతో ఆటలాడుతూ నిర్వహించారు . అన్ని వీధుల్లో పిరీలని ఊరేగింపుగా చేసి భక్తులు పూజలని అందజేశారు . ఈ మొహారం లో లాల్ సాహెబ్ పిరికి భక్తులు అందరూ పూజలు నిర్వచించారు . ఎటువంటి అవాంఛనీయ జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు .


# యువజన అధ్యక్ష పదవికి బరిలో మెరుగు ప్రభాస్



అక్షర విజేత కొండపాక
కొండపాక మండల్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బరిలో కొండపాక మండల నుండి ఆయన ఆన్లైన్ ద్వారా నామినేషన్ దరఖాస్తు చేశారు ప్రస్తుతం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు పార్టీకి మరింత సేవలందించేందుకు కొండపాక యువజన కాంగ్రెస్ అధ్యక్షు పదవికి పోటీలో నిలిచినట్టు తెలపడం జరిగింది పార్టీకి బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని తెలుపడం జరిగింది

# శాంతి భద్రత లను పర్యవేక్షించిన డి.ఎస్పి. రఘుచందర్





అక్షర విజేత, రాయికల్: రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో మొహర్రం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీ.ఎస్పీ. రఘుచందర్ శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డి.ఎస్పి. మాట్లాడుతూ హిందూ, ముస్లింలు కలిపి జరుపుకుంటున్న మొహరం పండగ కు ఎంతో ప్రాధాన్యత ఉందని, మొహర్రం పండుగలో ప్రజలు ఎలాంటి భేదభావాలు లేకుండా కలిసిమెలిసి జరుపుకుంటున్న మొహర్రం అని తెలిపారు. జగిత్యాల డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రఘు చందర్ తో పాటు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి ఉన్నారని రాయికల్ ఎస్సై టి. అశోక్ తెలిపారు.